# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 7, మే 2025 | 16 పేజీలు




16లో..

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





# కల్లాల కొరతతో రైతన్నలు.. నానా అవస్థలు

మానకొండూర్,ప్రభాతవార్త : రైతన్నలు ఆరుగాలంపాటు కష్టపడి పండించిన పంట ను కోసి ఆరబోసేందుకు వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు లేక గ్రామాలలోని ప్రధాన రోడ్లపై నే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు తారు రోడ్లను ఆశ్రయిస్తున్నారు. చేతికొచ్చిన పంట దిగుబడిలో తేమ శాతం తగ్గించేందుకు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోతున్నారు. ప్రధాన రహదారులపై వరి ధాన్యం కుప్పలు కుప్పలుగా రోజుల తరబడి ఉండడంతో పలు వాహనాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారులపై ధాన్యం కుప్పలు ఏర్పాటు చేయడంతో వాహనాదారులకు రాత్రివేళ ఏర్పడక పలు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అంతేకాకుండా రహదారులపై ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.


మానకొండూరు నుండి పచ్చునూరు వైపుగా జమ్మికుంట కు వెళ్లే ప్రధాన రహదారి పై, మానకొండూరు నుండి వేగురుపల్లి, అలాగే చెంజర్ల నుండి గంగిపల్లి నుండి కొండపలకల, మద్దికుంట పచ్చునూర్ వెళ్లే ప్రధాన రహదారులపై పలు గ్రామాల రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తున్నారని దీంతో ప్రయాణికులకు ఇబ్బం దిగా ఏర్పడు తుందన్నారు. ప్రయాణికులకు పొంచి ఉన్న ప్రమాదం... యేటా సీజన్

2లో..

ప్రధాన రోడ్లపైనే ఆరబోస్తున్న ధాన్యం..

ప్రయాణీలకు పొంచి ఉన్న ప్రమాదం..

పట్టించుకోని అధికారులు..



2లో..

# గుప్పుమంటున్న.. గుడుంబా

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: ఇందు గలదు అందులేదు అనే సందేహము వలదు ఎందెందు చూసినా అందులోనే గలదు సారమ్మ సారో సారా ఎందెందు వెతికిన అందందు గలదు నాటు సారా .... ఇబ్రహీంపట్నం మండలంలో పల్లెలు, మారుమూల తండాల్లో మళ్ళీ నాటు సారా గుప్పుమంటోంది. కొన్ని సంవత్సరాలుగా స్తబ్దంగా ఉన్న సారా మహమ్మారి తయారీ మళ్ళీ పుంజుకుంది. మండలంలో నాటు సారా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దంద నిర్వహిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో నాటు సారా వైపు మొగ్గుతున్నట్లు తెలుస్తోంది.

తాండాల నుంచి పట్టణాల వరకు జోరుగా రవాణా

మామూళ్ళ మత్తులో సిబ్బంది

మామూళ్ళ మత్తులో సంబంధిత శాఖ నాటు సారాను నిరోధించాల్సి న సంబంధిత ఎక్సైజ్ అధికారులు గుడుంబా నియంత్రణ మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ మామూళ్ళ మత్తులో జోగుతూ అమ్మకందారులకు అండగా నిలిస్తున్నారన విమర్శలు వస్తునానయి. దీంతో మూడు పూలు ఆరు కాయలుగా నాటుసారా తయారీ కేంద్రాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గతంలో నాటు సారా తయారు చేసేవాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం



2లో..

# పేదవారికి కడుపునిండా సన్న బియ్యంతో భోజనం..

మేడిపల్లి మండల కేంద్రంలో సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమనికి పెద్ద పీఠ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త : ప్రజా ప్రభుత్వంలో పేదవారికి కడుపునిండా తినాలని సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు.. భీమారం మండలం గోవిందరం గ్రామంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో, మన్నెగూడెం గ్రామంలో

## కల్లాల కొరతతో రైతన్నలు నానా అవస్థలు..

మొదటి పేజి తరువాయి..

రాగానే రైతుల రోడ్లపై ఇరువైపులా పంట కుప్పలుగా పోయడంతో రహదారులు కల్లాలుగా మారాయి. రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రక్కనే బండ రాళ్లు, పెద్ద పెద్ద కర్రలు, నల్లటి పరదలు కప్పడం వల్ల రాత్రిపూట వాహనాదారులకు చీకట్లలో కనిపించకపోవడంతో అదుపుతప్పి పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. కల్లాలు లేకనే రోడ్లపై పంటలను ఆరబెట్టాల్సిన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఏ ప్రభుత్వం వచ్చినా రైతుల కష్టాలు తీరడం లేదని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.

### ప్రభుత్వం రైతు కష్టాలను గుర్తించి కల్లాల పథకాన్ని పునరుద్ధరించాలి..రామంచ కొమురయ్య (రైతు, పచ్చునూర్)

గత ప్రభుత్వ పాలనలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎస్సీ ఎస్టీ రైతులకు 100!! బీసీలకు 90!! సబ్సిడీపై కల్లాల నిర్మాణానికి దరఖాస్తులను స్వీకరించింది. గత ప్రభుత్వం రైతులకు కల్లాలను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని అధికారులు ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించకపోవడంతో రైతులకు పథకాలపై అవగాహన లేక పోవడంతో కల్లాల పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాని తెలిపారు. మండలంలో కల్లాలను రైతులు నిర్మించుకున్న కొంతమందికి గత ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కష్టాలను గుర్తించి కల్లాల పథకాన్ని పునరుద్ధరిస్తే వచ్చే పంటవరకు రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుందని రైతు రామంచ కొమురయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

### రోడ్లపై ధాన్యం పోస్తే చర్యలు తప్పవు... మానకొండూరు సిఐ సంజీవ్

రైతులు పండించిన వారి ధాన్యాన్ని రోడ్లపై కుప్పలు కుప్పలుగా ఆరబోసి పక్కనే రాళ్లు, ప్లాస్టిక్ కవర్లు ధాన్యం రాశులపై కప్పడంతో కనిపించక వచ్చి పోయే వాహనదారులకు ప్రమాదాలు సంభవిస్తే పూర్తి బాధ్యత ఆ రైతు దేనని, ప్రమాదాలు సంభవిస్తే సంబంధిత రైతుపై కేసు నమోదు చేయడం జరుగుతుందని మానకొండూరు సిఐ సంజీవ్ అన్నారు.

## పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా

మొదటి పేజి తరువాయి..

పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందురు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెలో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది.జోరుగా నాటు సారా తయారీ : ఇబ్రహీంపట్నం మండలంలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరలో లభించే నాటు సారా (గుడుంబా) వైపు కూలీ నాలీ చేసుకునే వారు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సారాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలో వివిధ ప్రాంతాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తునానరు. ఇబ్రహీంపట్నం మండలంలో గ్రామాల్లో, గోదూరు, తిమ్మాపూర్ తాండ, యామాపూర్, వేముల కుర్తి, ఎర్రపూర్ తాండతో పాటు పలు ప్రాంతాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ద్విచక్ర వాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వ తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం సరఫరాను నిషేధించింది. నాటు సార అక్రమ రవాణాకు అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకావాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో మండలంలో తిరిగి సారాయి గుప్పుమంటోంది. కొందరు తమ కోసం ఇప్పపువ్వుతో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా, మరికొందరు ఇప్పపువ్వుతో పాటు బెల్లం, కుళ్ళిన పండ్లు, ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.

### మందుబాబులు నాటుసారావైపు :

మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం నాటు సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో నాటు సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. చీప్ లిక్కర్ క్వాటర్ మద్యం కొనాలన్నా రూ.100కు పైగానే ఖర్చువుతుంది. దీంతోనే తక్కువ ధరలో దొరుకుతున్న నాటు సారాయి (గుడుంబా) తాగేందుకు మందు బాబులు మోగ్గు చూపుతున్నారు. పేదలు, కూలీలు నివసించే పలు గ్రామాల్లో గుడుంబా, సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పటు, మండలాల్లోని తిమ్మాపూర్ తాండా, ఎర్రపూర్ తాండా, వేములకుర్తి, భర్తీపూర్, మూలరాంపూర్, యామాపూర్ పలు గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. రోజువారి కూలీ పనులుల చేసుకుని బతికేవారు చాలా మంది నాటు సారాను తాగుతున్నట్లు సమాచారం.నిషేధిత గుడుంబాపై నిఘా కరువు :నిషేదిత గుడుంబాపై ఎక్సైజ్శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబందిత శాఖ అధికారులు దృష్టిసారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తూ కొందరూ. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు నామమాత్రపు దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై కంటి తడుపు దాడులు నిర్వహిస్తున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒక చోట దాడులు నిర్వహిస్తూ, దాడులు నిర్వహించే సమయంలో అదే శాఖలో ఉన్న కొందరు సమాచారం అందించి సారా తయారీదారులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బందని పక్కనపెట్టి ఉన్నత అధికారులు నాటు సారాపై దృష్టి సారించి దాడులు నిర్వహిస్తే మండలం నాటు సారా రూపుమాపవచ్చు అనే వాదనలు సైతం బలంగా వినిపిస్తున్నాయి.

### నిషేధిత నాటు సారా అమ్ముతే కఠిన చర్యలు ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్

నిషేధిత నాటు సారాను గ్రామాల్లో విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ వినోద్ రాథోడ్ తెలిపారు. ప్రస్తుతం నాటు సారాను తయారు చేయడం కానీ, విక్రయించడం కానీ నిషేధించడం జరిగిందని, ఎవరైనా గ్రామాలలో తయారుచేసిన, విక్రయించిన చట్టపరంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## ఓంకార్ శతజయంతి సభకు వేలాదిగా తరలిరావాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి**

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త

మే 12న మచ్చాపురం స్థూపం వదన జరిగే అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి సభను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం అందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నర్సంపేట ఎమ్మెల్యేగా, ప్రజల ప్రతినిధిగా ఎన్నికైన ఓంకార్ ప్రజల్లోకి వెళ్లి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తాడని పాలకులకు కనువిప్పు కలిగే విధంగా సమస్యలను అధ్యాయనం చేసి ప్రజల మనిషిగా గుర్తింపు పొందాడన్నారు. కానీ నేటి పాలకులు సమస్యలు తీర్చకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ, పేద వాళ్లను మరింత పేదవాళ్లుగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య మానవునికి కనీస అవసరాలను తీర్చకుండా తమ సొంత ప్రయోజనాల కోసం వ్యాపార లావాదేవీల కోసం పాకులాడుతూ కోట్లు సంపాదించుకుంటున్నారన్నారు. ఓంకార్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడానికి ఈ సభ ఎంతగానో ఉపయోగపడుతుందని అందుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సభలో ప్రముఖ కవులు గోరటి వెంకన్న, జయరాజు, ప్రముక కవి, గాయకులు యోచన, ప్రజాకళాకారులు, వామపక్ష పార్టీల నాయకులు భారీ ఎత్తున హాజరువుతున్నారని, ప్రజలు, మేదావులు, విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు, వేలాదిగా తరళివచ్చి ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం, అనుమాల రమేష్, కేశెట్టి శ్రీను, కొప్పుల సమ్మక్క, కర్నే సాంబయ్య, ఆకుల రాజేందర్, కందికొండ సాంబయ్య, వక్కల రాజమౌళి, కేశెట్టి పెద్ద సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన

ఖానాపురం, మే 6, ప్రభాతవార్త

సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కుల చట్టాలపై, బాల్య వివాహాలపై బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఆశడే మీటింగ్‌లో సఖి సెంటర్, చైల్డ్ హెల్ప్‌లైన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నిర్వహించారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి, కేస్ వర్కర్ స్వప్న, చైల్డ్ హెల్ప్‌లైన్ నుండి కేస్ వర్కర్ మౌనిక, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి పద్మలత, సోషల్ వర్కర్ మాట్లాడారన్నారు. మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల శాఖ ఆధ్వర్యంలో పైన విభాగాలు పనిచేస్తాయని మహిళలకు, పిల్లలకు వృద్దులకు, అందించే సేవలు వివరిస్తూ మహిళల బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి, వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు, మహిళ హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. అనిల్‌కుమార్, డీఈఎంవో భద్రయ్య, సీహెచ్‌వో వసంత, హెచ్ఈ ప్రేమలత, హెచ్ఎస్ దేవిక, ఎంపిహెచ్ఎస్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## పేదవారికి కడుపునిండా సన్న బియ్యంతో భోజనం..

మొదటి పేజి తరువాయి..

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్నారు..భీమారం మండల కేంద్రంలో అర్హులైన 28 మందికి కళ్యాణ లక్ష్మి మ్ షాదీ ముబారక్,7 లక్షల 54 వేల విలువ గల 24 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను, మేడిపల్లి మండల కేంద్రంలో అర్హులైన 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మ్ షాదీ ముబారక్,18 లక్షల 39 వేల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమాంతరంగా తీసుకెళుతున్నట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నాడు.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న అభివృద్ధి సంక్షేమాన్ని ఎక్కడ కూడా ఆపడం లేదన్నారు.. కొత్తగా ఏర్పడిన భీమారం మండల కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని తెలిపారు.. నూతనంగా భీమారం మండల కేంద్రంలో ఆస్పత్రి మంజూరు



అయిన నేపథ్యంలో ఒక కోటి 43 లక్షలతో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.. తద్వారా వైద్యానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గరలోనే అన్ని రకాల వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా మండల ప్రజలందరూ ఏకమవడన్ని ప్రభుత్వ విప్ అభినందించారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలు సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో మేడిపల్లి మండల కేంద్రంలోనీ సన్నం బియ్యం లబ్ధిదారుల గాదం అశోక్ భార్గవి ఇంటిలో సన్నబియ్యం తో భోజన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ అడిగి తెలుసుకున్నారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని, ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ప్రారంభమయ్యానీ అన్నారు..మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగనన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని, ఈ రెండు చారిత్రాత్మక బిల్లుల్లో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు, ఎంపీడీఓలు మండల అధికారులతో పాటునాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మ్యాడం వినోద్, వైస్ ఛైర్మెన్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ రాజగౌడ్, తే లు నరేష్, నర్సింగరావు, ముస్కెం జలందర్ గౌడ్, బక్కూరి నరేష్, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో 413 ప్రభుత్వ రేషన్ షాపులను ప్రక్షాళన చేయించాలి

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో 413 ప్రభుత్వ రేషన్ షాపులను ప్రక్షాళన చేయించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి మనారాయణకు మంగళవారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని రేషన్ షాపులను ప్రక్షాళన చేయించి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం రేషన్ డీలర్ షాపుల కేటాయింప చేయించాలని కోరారు. జిల్లాలోనే అతి పెద్ద పట్టణంగా పేరుగాంచిన గోదావరిఖని అర్బన్ ప్రాంతంలో 74 రేషన్ షాపులు నడుస్తుంటే, కేవలం నలుగురు మాత్రమే ఎస్సీలు ఉన్నారని కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకువెళ్లారు. అధికారికంగా పెద్దపల్లి జిల్లాలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న దాదాపు 40 ప్రభుత్వ రేషన్ షాపులకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయించి, పెరిగిన జనాభాకు అనుగుణంగా మరిన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయించి దళిత వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 413 రేషన్ షాపులకు గాను పెద్దపల్లి మండలంలో 57, శ్రీరాంపూర్‌లో 24, ఓదెలలో 23, సుల్తానాబాద్‌లో 43, ఎలిగేడులో 16, జూలపల్లిలో 19, రామ గుండంలో 74, అంతర్గాంలో 13, పాలకుర్తిలో 17, ధర్మారంలో 31, మంథనిలో 42, కమాన్‌పూర్‌లో 16, రామగిరిలో 20,



ముత్తారంలో 15 ప్రభుత్వ రేషన్ దుకాణాలు ఉన్నాయని, దీనిపై పరిశీలన చేయించి ఖాళీగా ఉన్న రేషన్ షాపులకు తక్షణమే నోటిఫికేషన్ ఇప్పించాలని, అదేవిధంగా మరిన్ని కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇప్పించి ఎస్సీ, ఎస్టీ!! వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి జిల్లా కమిటీ నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్ తదితరులు ఉన్నారు.

# ఒకే రోజు వెల్లుల్లలో నాలుగు ఇళ్ళలో చోరీ

**రూ.24 వేలు ఎత్తుకెళ్లిన దొంగలు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలం లోని వెల్లుల్ల,అనుబంధ గ్రామం రామచంద్రంపేటలో ఒకే రోజు తాళం వేసి ఉన్న నాలుగు ఇళ్లలో సోమవారం అర్ధరాత్రి దొంగలు పడి,రూ.24 వేలు ఎత్తుకెళ్లినట్లు మెటుపల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎస్ ఐ కథనం ప్రకారం..ం ామచంద్రంపేటలో పుల్లూరి గంగమణి ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి,బీరువా లోని రూ.10000/నగదు,అలాగే అల్లిక గణేష్ ఇంటి తాళాలు పగులగొట్టి రూ.4000/లు,వెల్లుల్ల లో పెండెం నరేందర్ ఇంటిలో నగదు రూ.10000/లు ఎత్తుకెళ్లగా..బొడ్డు లింగాధర్ ఇంటిలో కూడా దొంగతనంకు వెళ్లినా..అదృష్టవశాత్తు వారి ఇంటిలో ఎటువంటి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లలేదని అన్నారు.చోరీ జరిగిన ఇళ్లను సి ఐ అనిల్ కుమార్ పరిశీలించగా,క్లూస్ టీమ్ చేరుకుని వివరాలు సేకరించారు.ఈవిషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి.. ప్రజలు వేసవి సెలవుల దృష్ట్యా విహార యాత్రలకు, బంధువుల ఇళ్ళకి వెళ్ళే వారు తమ యొక్క విలువైన వస్తువులను,బంగారు ఆభరణాలను ఇంటి యందు దాచిపెట్టకుండా తమ వెంట తీసుకెళ్లాలి,లేదా బ్యాంకులలో భద్రంగా దాచుకొని వెల్లాలని ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.అలాగే చైన్ స్నాచింగ్స్,ఇళ్లల్లో దొంగ తనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున,వేసవి లో రాత్రి సమయంలో ఇంటి



బయట,మేడల మీద నిద్రించే ప్రజలు తమ యొక్క విలువైన ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచుకోగలరని పోలీస్ వారి తరపున విజ్ఞప్తి చేటున్నట్లు తెలిపారు.

## కార్మికుల ప్రాణాలతో చెలగాటం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 సిహెచ్‌పిలో కార్మికుల ప్రాణాలతో యాజమాన్యం చెలగాట మాడుతుందని ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ పేర్కొ న్నారు. సిహెచ్‌పిలో కార్మికులు దుమ్ము, దూళి, ఫైర్ కోల్ సమస్య లతో ఎంతో కాలంగా ఇబ్బందులు పడుతున్నారని, సమస్య లను పరిష్కరించాలని ఎన్నిసార్లు యాజ మాన్యంకు విన్నవించిన ఇప్పటి వరకు పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం యాజమాన్యానికి కార్మికులపై ఉన్న బాధ్యత, చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, జరుగబోయే పరిణామాలకు యాజమాన్యం తగిన బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## నేడు నర్సాపూర్‌లో భూభారతి రెవెన్యూ సదస్సు

ప్రభాతవార్త ఎలిగేడు:

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి పోర్టల్ ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తాసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు బుధవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ లాల పల్లె గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు రైతులు భూ సమస్యల ఉంటే దరఖాస్తు చేసుకోవాలి అన్నారు 10 గంటలకు నర్సాపూర్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రెవెన్యూ సదస్సులో పాల్గొంటారన్నారు

## దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



కార్మికుల హక్కుల కోసం దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద మంగళవారం సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు చేయాలని, గత అగ్రిమెంట్ ప్రకారం ఎన్టీపీసీ యాజ మాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, దండ రాఘవరెడ్డి, టి.మల్లయ్య, కే.శ్రీనివాస్, బి.ప్రభాకర్, బి.వెంకటేష్, బి.అజయ్, పోచం, రహమత్ అలీ, రాంరెడ్డి, మోహన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## బ్లాక్ కరెన్సీ పేరుతో మోసం చేస్తున్న నకిలీ ముఠా అరెస్ట్

వెల్గటూర్ ప్రభాతవార్త:



బ్లాక్ కరెన్సీ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న నకిలీ ముఠాను వెలుగటూర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు, వివరాల్లోకి వెళ్తే జన్నారం గ్రామానికి చెందిన రామిళ్ళ విజయసాగర్ ఫిర్యాదు చేయగా బ్లాక్ కరెన్సీ ముఠా గుట్టు రట్టయింది తుంగూరు గ్రామానికి చెందిన కంది నరేష్ అదే గ్రామానికి చెందిన పలాజి శ్రీనివాసులను జగిత్యాలలో పరిచయం చేసుకున్నాడు, దస్తురాబాద్ మండలానికి చెందిన ఎంబడి మల్లేష్, కడెం మండలం భట్టాపూర్ గ్రామానికి చెందిన మగ్గిడి కిషన్లకు వారికి పెద్ద కంపెనీలు ఉన్నాయని వాటి ద్వారా 500 రూపాయల నోట్లను ఒక రసాయనంలో ముంచితే ఒరిజినల్ 500 రూపాయల నోట్లు గా అవుతుందని చెప్పాడు విజయ్ సాగర్ ను నరేష్ శ్రీనివాసు తుంగూరులో కలిసి జన్నారం మండలం ఇంధన పెల్లి గ్రామానికి వారితో పాటు తీసుకెళ్లి వెంబడి మల్లేష్ అత్తకు రాజు కిషన్లను పరిచయం చేయగా అక్కడ మగ్గిడి కిషన్ తన వద్ద ఉన్న కొన్ని బ్లాక్ కరెన్సీ నోట్లను అతని ముందు ప్లాస్టిక్ గ్లాసులో ఏదో రసాయనం పోసి అందులో నల్లనోట్లను ముంచి తీసేసరికి అవి ఒరిజినల్ నోట్లు గా మారినాయి, తద్వారా ఇట్టి నోట్లను మార్చి సులభంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చునని విజయ్ సాగర్ ని పూర్తిగా నమ్మించి ఒక లక్ష ఒరిజినల్ ఇస్తే ఐదు లక్షలు రసాయనంలో ముంచిన నోట్లు ఇస్తాం నువ్వు 7 లక్షలు ఇస్తే 35 లక్షలు బ్యాక్ కరెన్సీ ఇస్తామని చెప్పినారు, కిషన్ మల్లేష్ శ్రీనివాస్ రాజు, నవీన్లు కారులో వచ్చి తన దగ్గర ఉన్న 7 లక్షల రూపాయలు ఎంబడి మల్లేష్ ఇవ్వగా తనకు ఇవ్వవలసిన 35 లక్షల,,బ్లాక్ కరెన్సీ నోట్లను కోటిలింగాల వద్ద ఇస్తామని తెలిపినారు, కారు బ్యాక్ సీట్లో పిల్లలు ఆడుకునే 500 రూపాయలు బొమ్మ నోట్ల కరెన్సీ కట్టలను ఒక బ్యాగులో చూపించినారు పథకం ఇద్దరు వ్యక్తులు కార్తీక్ రాజశేఖర్ బైక్ పై వచ్చి పోలీ,,సులమని బెదిరించగా సదరు వ్యక్తులు అందరూ కారులో బైక్ పై వచ్చిన వ్యక్తులు 7 లక్షల రూపాయలతో పారిపోయినారు, ఫిర్యాదుదారుడు ఫోన్ చేసి డబ్బులు అడగగా చంపేస్తానని వారు బెదిరించినారు, నిందితుల2,04,000, నగదు, 6, సెల్ ఫోన్లు బ్లాక్ కరెన్సీ 570, సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు, పరారీలో మగ్గిడి కిషన్ బియ్యాల నవీన్ కార్తీక్ లు ఉన్నారు, త్వరలోనే వీరిని కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశ చూపి ప్రజలు ను మోసం చేయడానికి ఇలాంటి ముఠాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలిసిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరారు,

## దాడికి గురైన గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్

**కేసు నమోదు చేసిన పోలీసులు**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గుట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుమ్మని బాల ముకుందం తండ్రి పేరు రాజమల్లు 59 సంవత్సరాలు అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని గంగాధర్ తండ్రి పేరు లింగయ్య 52 సంవత్సరాలు అనుఅతనికి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి విషయంలో రోడ్డు నిర్మాణ విషయంలో గ్రామ అభివృద్ధి విషయాలలో గొడవలు జరగగా అట్టి విషయాలను మనసులో పెట్టుకొని మంగళవారం రోజు న ఉదయం 9 గంటల సమయంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు నిలబడి ఉన్న దుమ్మని బాల ముకుందం పై ముద్దసాని గంగాధర్ కర్రతో దాడి చేయడంతో మెడ పైన చేతికి గాయాలవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళినని బాలముకుందం ఫిర్యాదు చేయగా జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఆశా కార్యకర్తలతో సమావేశం

తొర్రూరు,మే 06,ప్రభాతవార్త

తల్లి లాంటి బాధ్యత ఆశా కార్యకర్తలదని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# పసుల వసంత కు ప్రభుత్వ రాయితీలు కల్పిస్తాం...

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్
కోరుట్ల, ప్రభాతవార్త :



మాజీ నక్సలైట్ పసుల వసంత కు ప్రభుత్వ రాయితీలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు తెలిపారు. చత్తీస్ ఘడ్ కంకేర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి గాంబల్ అలియాస్ మమత అలియాస్ వసంతక్క అక్కడి సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం అక్కడి ప్రభుత్వ ప్రకటన మేరకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అక్కడ తనకు ఎలాంటి సంబంధాలు కానీ ఇల్లు కూడా లేక పోవడంతో చత్తీస్గడ్ కంకేర్ జిల్లా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ తన స్వస్థలం కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ లో ఉంటున్న తన బంధువుల సమాచారం అంద జేయగా వారు అక్కడి వెళ్లి ఎస్పీ తో మాట్లాడి కోరుట్ల తీసుకు రావడం జరిగింది. ఇట్టి విషయాన్ని తన అక్క కుమారుడు పసుల కృష్ణ ప్రసాద్ ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు ను ఆశ్రయించగా మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ల వద్దకు వసంత ను తీసుకెళ్లి తన లొంగుబాటు గురించి వివరించి వసంత జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం గురించి చర్చించి తప్పకుండా వసంత కు జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్, బలిజ రాజరెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, పేట భాస్కర్, జిందం లక్ష్మీ నారాయణ, జెట్టి లక్ష్మణ్,దర్శనాల రాజు, వసంత కుటుంబ పసుల భవాని, సభ్యులు వుయ్యాల నర్సయ్య, శోభన్, పసుల హారీష్,

## నిరుపేద కుటుంబానికి ఆది చేయుత

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో పర్యటన లో ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సీఎ రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చిలువేరి జము!!నశంకర్ ఇరువురు భార్యాభర్తలకు పక్షవాతం రావడంతో ఆది శ్రీనివాస్ కి స్వయంగా తమ యొక్క బాధను తెలపడంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్థానిక నాయకులను ఆదేశించడంతో వెంటనే వారి కుటుంబానికి నిత్యవసరకులు, బియ్యం, సామాగ్రి అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ సమస్య చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి భార్య భర్తలు ,గ్రామస్తులు నాయకులు పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ సంజీవ్, చెక్కపెల్లి మహేష్, సుధీర్, శంకర్, మాజీ సర్పంచ్ చిలివేరి నర్సయ్యా పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎ.మారుతి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా షాపులు, ప్లాస్టిక్ ఏజెన్సీలలో నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా షాపులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 4వేలు రూపాయలు జరిమానాలు విధించి, బట్ట సంచులు వాడాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు తొందర తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్, రాజు లు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీని దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

ప్రభాతవార్త కథలాపూర్



భారతీయ జనతా పార్టీని దూషించిన వ్యక్తిపై మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి తెలిపారు. సోమవారం జరిగిన కార్యక్రమం భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే దేశం నుండి పంపించాలని తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చామని, ఈ కార్యక్రమం అనంతరం బీజేపీ కార్యకర్త ఫేస్బుక్ లో పోస్ట్ చేయగా, దీనికి కౌంటర్ పోస్టుగా కథలాపూర్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి , బిజెపి పార్టీ పైన అసభ్యకరంగా కామెంట్ చేశారని ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో, ఆ వ్యక్తి పైన పిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కంటే సత్య నారాయణ,ఎడమల వినోద్ రెడ్డి, గాందారి శ్రీనివాస్,బద్రి సత్యం,కాసోజీ ప్రతాప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్,యాటాకర్ల అశోక్,తెడ్డు మహేష్,జీవన్ రెడ్డి, గంగాధర్,శ్రీకర్,మహేష్,ప్రమోద్, రాజేష్, మహేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బి ఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతి

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండల కేంద్రంలో ఎస్ బి ఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేసి నూతి వెంకటేశ్వర్లు ,నూతి కృష్ణ ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఓదెల మండల కేంద్రంలో పదివేల జనాభా ఉందని అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ఓదెలలో ఉందని ఆలయానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని మండలానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలు అతిపెద్ద గ్రామం కాబట్టి ఎస్బిఐ బ్యాంకు ఎటిఎం లేక ప్రజలకు తీవ్ర కష్టం అవుతుందని గతంలో బ్యాంకు ఏర్పాటు కోసం అర్జీ చేయడం జరిగిందని గ్రామంలో పొదుపు సంఘాలు రైతుల ద్వారా బ్యాంకులో పెద్ద మొత్తంలో లావాదేవీలు ఉంటాయని తాటికొండ వెంకటేశ్వర్లు తాటికొండ కృష్ణ ప్రజల సౌకర్యం కోసం ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.




## నిరుపేద కుటుంబానికి ఆది శ్రీనివాస్ చేయుత

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో పర్యటన లో ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సీఎ రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చిలువేరి జము!!నశంకర్ ఇరువురు భార్యాభర్తలకు పక్షవాతం రావడంతో ఆది శ్రీనివాస్ కి స్వయంగా తమ యొక్క బాధను తెలపడంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్థానిక నాయకులను ఆదేశించడంతో వెంటనే వారి కుటుంబానికి నిత్యవసరకులు, బియ్యం, సామాగ్రి అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ సమస్య చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి భార్య భర్తలు ,గ్రామస్తులు నాయకులు పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ సంజీవ్, చెక్కపెల్లి మహేష్, సుధీర్, శంకర్, మాజీ సర్పంచ్ చిలివేరి నర్సయ్యా పాల్గొన్నారు

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జాతర మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువుర్లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, గ్రామ మాజీ సర్పంచ్ నూతిపల్లి గంగరాజు ముత్తయ్య లతోపాటు గ్రామస్తులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు నేల రాలిన మామిడి కౌలు రైతు ఆందోళన

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రంలో ఈదురు గాలులు విపరీతంగా పెట్టడంతో కొలనూర్ వెళ్లే రహదారిలో సుమారు పది ఎకరాల మామిడి తోటలో మామిడికాయ చేతికి అందే సమయంలో విపరీతంగా ఈదురు గాలులు పెట్టడంతో మామిడికాయ నేల రాలడంతో మామిడి తోట కవులు పట్టిన కౌలు రైతు మంద కుమారస్వామి ఆందోళనకు గురైనారు తన జీవనోపాధి కోసం ప్రతి సంవత్సరం మామిడి తోటలు కౌలు పట్టి మామిడి పండ్లు అమ్ముకొని తన జీవనోపాధి గడుపుకునేవాడు ఇటీవల అకాల వర్షాలతో కూడిన విపరీతంగా ఈదురు గాలులు ఏచడంతో తను కౌలు పట్టిన 10 ఎకరాల మామిడి తోట కాయలు రాలడంతో కవులు డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఉన్న మంద కుమారస్వామి చేతికి వచ్చే పంట నేలపాలయిందని తన ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు కోరారు.

# మోసానికి మారుపేరు కాంగ్రెస్

## సి.ఎమ్ పై చీటింగ్ కేసు పెట్టాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోసం అడ్డగోలు హామిలిచ్చి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి బాగాలేదని మాట్లాడిన ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలను మోసగించాడని వెంటనే చీటింగ్ కేసు నమోదు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియా కు ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అధికారం లోకి రావడానికి అడ్డగోలు హామీలను కాంగ్రెస్ పార్టీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చారన్నారు. తీరా ఏడాది గడిచాక ఆర్థిక పరిస్థితి బాగా లేదంటూ బోగస్ మాటలు మాట్లాడుతున్నారన్నారు. రైతులకు ఏడాదికి రైతు భరోసా పదిహేను వేలు ఇస్తామని రెండు పంటలు గడిచినా జాడలేదన్నారు. లక్ష రుణమాఫీ, 5 వందల బోనస్ అంటూ రైతులకు ఆశలు కల్పించి కాంగ్రెస్ పార్టీ మోసగించిదన్నారు. ఏడాదిన్నర కాలంలో ఐదు వందల మంది రైతులు చనిపోతే రైతు భీమా ఇవ్వలేదన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల క్రింద ఐదు వందలకే సిలిండర్, 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 2 వేల 5 వందల నగదు, కల్యాణ లక్షి ్మ క్రింద తులం బంగారం ఇస్తానని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని సత్యనారాయణ అన్నారు. ఇలా ఎన్నో హామీలను ఇచ్చి వాటన్నిటిని ఎగొట్టడం, ప్రజలను మోసాగించడం బాధాకరమన్నారు. అధికారం లోకి వచ్చి ఉచితాలు మంచిదికాదని మాట్లాడిన మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు ఏరు దాటక తెప్ప తగలెసినట్లుందన్నారు. ఇలా స్వార్థం కోసం ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. అయన వెంట బిజెపి అధికార ప్రతినిధి మర్రి పెల్లి సత్యం, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథం తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్గమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



బీర్పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో పలు గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పర్యటనలో భాగంగా కొల్వాయి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మిస్తున్న పల్లె దావాఖానాను, 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ,తాళ్ళ ధర్మారం గ్రామంలో 20 లక్షలతో పల్లె దవాఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. మండలం లో నూతన గ్రామ పంచాయతీ గోండు గూడెం ఆది వాసి (మంగేల) గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి,మంగేల గ్రామం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ , ఈజీఎస్ నిదులు 20 లక్షలతో వేసిన సీసీ రోడ్డు ను పరిశీలించి, శ్రీ రామలింగేశ్వర ఆలయం పునః నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు.చిత్రవేణి గూడెం లో నిర్మిస్తున్న 40 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి,లబ్ధిదారులతో ముచ్చటించి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు పై ఆరా తీయగా మొదటి విడత లో 1 లక్ష రూపాయలు మంజూరైన 10 మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యే ,ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్లు ముప్పాళ రాంచందర్ రావు, ్నమదాటి సాగర్, ఎంపీడీవో లచ్చాలు,ఎమ్మార్వో ముంతాజ్ఉద్దీన్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, డి ఇ మిలింద్ నారపక రమేష్,మహంకాళి రాజన్న,మాజి సర్పంచులు చుంచు శారద నరేందర్,నల్ల మహిపాల్ రెడ్డి, పర్వతం రమేష్,చ్నిక్ర మారుతి, మేసు యేసు దాసు,రిక్కల ప్రభాకర్, బందేల మరియ రాజేశం, ఎలాగందుల అశోక్,అజ్మీర ప్రభాకర్,బోడ సాగర్, బనుక శంకర్,ఎడ్ల సుషిన్ నాయకులు మహేందర్ రావు, చుంచు లింగన్న, జక్కినపెల్లి శ్రీనివాస్ రావు,శీలం రమేష్,అడేపు రవి కుమార్,గాజర్ల రాంచందర్ గౌడ్,రామకిస్టు గంగాధర్,జక్కుల చంద్రయ్య,ఎలమట్ల హరీష్, మెండు హరీష్,ఎనగందుల శ్రీనివాస్,పుర్క రాంచందర్, చ్నిక్ర భీమ్ రావు,శీలం రవి, నూర వినోద్,పోలస వినోద్ కుమార్,గణేష్,దండికే తిరుపతి,పెంద్రం జలపతి, బర్ల రాజు,గణేష్, పర్వతం రాజన్న, బర్ల పెద్ద రాజేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం పరిహారం అందజేయాలి

రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలి

భారతీయ కిసాన్ సంఘ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం కొనుగోలు బస్తాల తరలింపు వెను వెంటనే తరలించి పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏవో ను కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఇటీవల నష్టపోయిన వరి ఎకరాకి నలభై వేలు,మామిడి కి యాభై వేలు,నువ్వులకు ఇరవై వేలు,సజ్జలకు ఇరవై వేలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేపూరి భాస్కర్, సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజారెడ్డి, రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మారెడ్డి,భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారం భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల నరసింహా రెడ్డి, ముద్దం గంగారెడ్డి, బుస మల్లేశ్, గడ్డం విజయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, రవీందర్, అనిల్, ఆకుల గంగారెడ్డి, చల్ల సురేందర్, మల్లికార్జున్, మహిత్ కుమార్, కట్ట రవిరాజలింగం ఉన్నారు.

## సి ఎస్ రామకృష్ణరావు ను మర్యాదపూర్వంగా కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియామకం అయిన రామ కృష్ణారావునిమంగళవారం వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసినా మాజీ సీనియర్ మంత్రివర్యులు గోడిశెల రాజేశం గౌడ్ వారితో పాటు మాజీ మంత్రులు సుద్దల దేవయ్య గారు నేరెళ్ల అంజయ్య గౌడ్ ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను స ద్వి ని యో గం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన రూ.7 లక్షల 30 వేల విలువ గల 22, మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ 4 లక్షల 53వేల పిలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ లతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పంట నష్టం పరిహారం అందజేయాలి

రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలి

భారతీయ కిసాన్ సంఘ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కు ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం కొనుగోలు బస్తాల తరలింపు వెను వెంటనే తరలించి పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏవో ను కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఇటీవల నష్టపోయిన వరి ఎకరాకి నలభై వేలు,మామిడి కి యాభై వేలు,నువ్వులకు ఇరవై వేలు,సజ్జలకు ఇరవై వేలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేపూరి భాస్కర్, సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజారెడ్డి, రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మారెడ్డి,భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారం భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల నరసింహా రెడ్డి, ముద్దం గంగారెడ్డి, బుస మల్లేశ్, గడ్డం విజయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, రవీందర్, అనిల్, ఆకుల గంగారెడ్డి, చల్ల సురేందర్, మల్లికార్జున్, మహిత్ కుమార్, కట్ట రవిరాజలింగం ఉన్నారు.

## ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన మనోహర్ ను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ హబ్సి పూర్ గ్రామానికి చెందిన రామడుగు గంగాధర్ కుమారుడు రామడుగు మనోహర్ ఇటీవల నిర్వహించిన ఆర్మీ ఉద్యోగం అగ్ని వీర్ కు ఎంపికై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవగా మనోహర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామం లో మంగళవారం రోజున పరిసరాలు పరిశుభ్రత పై మాదకద్రవ్యాల నివారణకు ఆరు గ్యారంటీలు పైన అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారధి కళాకారులు పరశురాం మహిపాల్ రాజేందర్ ప్రవీణ్ పోచయ్య అశోక్ ప్రకాష్ సురేష్ రమ్య రాజేశ్వరీ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# గీత కార్మికుల సంక్షేమానికి కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికుల సంక్షేమానికి తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.మండలంలోని ఆత్మకూరు గ్రామంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శిక్షణ పొందిన 63 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షా కిట్స్ ను పంపిణీ చేశారు.అనంతరంఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..గీత కార్మికులు ప్రాణాలనుఫణంగా పెట్టి, ప్రమాదకరమైన చెట్లను ఎక్కి కల్లు తీయడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఈ రక్షా కవచాలను ప్రతీ ఒక్క కల్లు గీత కార్మికుడు కచ్చితంగా ఉపయోగించాలని,గీతా కార్మికుల భద్రత కోసం దేశ అత్యున్నత పరిశోధన కేంద్రంలో వీటిని పరీక్షి ంచిన తరువాతే,రక్షా కిట్స్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బీ.సి సంక్షేమ శాఖ అధికారిని సునీత,ఎక్సైజ్ సిఐ వినోద్ రాథోడ్,ఎస్ఐ లు సిహెచ్.లక్ష్మన్ కుమార్,సందీప్ రావు,నాయకులు మారు సాయిరెడ్డి,దారిశెట్టి రాజేష్,శ్రీనివాస్ రెడ్డి,గౌడ సంఘం నాయకులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,పూదరి సుధాకర్ గౌడ్,ఏపూరి శ్రీనివాస్ గౌడ్,జుంగుల మారుతి గౌడ్,చిలుకం గౌడ్,చిలివేరి శ్రీధర్ గౌడ్,హన్మాండ్లు గౌడ్,విజయ్ గౌడ్,రాములు గౌడ్,అధికారులు, నాయకులు,కార్యకర్తలు,కల్లు గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.




### మున్సిపల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,అభివృద్ధి నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మెటుపల్లి మున్సిపాలిటీ లో ఆస్తి పన్ను వసూలులో భాగంగా పట్టణంలో 90!! పన్ను వసూలు చేసి ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు గాను మున్సిపల్ కమిషనర్ తొగిటి మోహన్ తో పాటు,సిబ్బందిని జువ్వాడి నర్సింగరావు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సన్మానించారు.కాగా మెట్పల్లి మున్సిపాలిటీకి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,హైదరాబాద్ వారిచే ప్రోత్సాహక నిధుల క్రింద టీచర్స్ కాలనీలో పార్క్ నిర్మాణానికి రూ.1.50 కోట్లు నిధులు మంజూరు మంజూరు అయినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలులో రాష్ట్రంలో ముందంజలో ఉండటం గర్వనీయమని,అలాగే మున్సిపల్ కు ప్రోత్సాహక నిధులు మంజూరు అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని,పన్నుల వసూళ్ళకు కృషి చేసిన కమిషనర్,బిల్ కలెక్టర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఇక ముందు కూడా ఇలాగే కష్టపడి ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెట్పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి,డీఈ నాగేశ్వర్ రావు,టిపివో రాజేంద్రప్రసాద్,ఆర్ ఓ మీర్జా అజ్మతుల్లా బేగ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,యామ రాజయ్య,ఎర్రోళ్ళ హన్మాండ్లు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన జై భీమ్ జై బాబు రాజ్యాంగం వివరణ


మల్లాపూర్ ప్రభాత వార్త



జై భీమ్ జై బాబు జై సమ్మెద గ్రామ గ్రామాన గుండంపెల్లి సాతారం గ్రామాలలో మంగళవారం సాతారం గుండం పెల్లిలో జై బాబు జై భీమ్ జై సబితా కార్యక్రమం నిశ్చయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు ఎలా జలపతి రెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూతి పెల్లి రా జం, సిరిపురం రవీందర్ నల్ల రాజన్న పెరుబండ్ల రాజేందర్ గౌడ్ అంతర్పుల గంగాధర్ డప్పుల నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి ఎర్ర భూమయ్య మాట్లా సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీఎంసహాయనిధి చెక్కుల పంపిణీ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణ, మండల కేంద్రానికి చెందిన సీఎం సహాయ నిధి చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.మెట్ పల్లి మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ. 6,77,500 లు,పట్టణానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు రూ.3,76,500 విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాయిరెడ్డి.బిఆర్ఎస్ నాయకులు నల్ల తిరుపతి రెడ్డి,బంగారుకాళ్ళ కిషోర్, ఎనగందుల శ్రీనివాస్, పీసు తిరుపతి రెడ్డి,ఒజ్జెల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక పాయింట్ యార్డ్ ఏర్పాటు చేయాలి

**పట్టణంలో ఇసుక పాయింట్ ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యం**

**జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నిర్మాణ రంగానికి కావలసిన ఇసుక స్థానికంగా అందుబాటులో ఉండేవిధంగా జగిత్యాల లో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం లేక రాశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల పట్టణ కేంద్రంగా ఇసుక పాయింటు యాడ్ ఏర్పాటుచేయలని నిర్మాణ రంగంలో ఆరంభం నుండి బేస్మెంట్ నుండి స్లాబ్, చివరి వరకు ప్రధానంగా వినియోగించబడే మెటీరియల్ చివరకు నిర్మాణ రంగంలో నిర్మాణాలకు సంబంధించి ఇసుక అవసరం మనకు తెలుస్తుంది. ఇట్టి ఇసుక అందుబాటు పట్టణానికి సంబంధించి జగిత్యాల తోపాటు, జగిత్యాల గ్రామీణ ప్రాంత మండలానికి చెందిన గ్రామాలకు స్థానికంగా ఏవిధమైన నదులు గాని వాగులు గాని అందుబాటులో ఉన్నాయి లేకపోవటం గతంలో జగిత్యాల పట్టణ కేంద్రంగా మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహింపబడిన స్టాక్‌పాయింట్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు సంవత్సర కాలంపైబడి నిలిపివేయబడింది, నిర్మాణ రంగానికి కావలసిన ఇసుకను పొందుటకు, నిర్మాణాలు చేపట్టదల చుకునేవారు, స్థానికంగా ఇసుక అందుబాటులో లేకపోవుటతో, అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పకతప్పదు. ప్రస్తుతము, అనధికారికంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి మీరు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించడాన్ని అభినందించదగ్గ విషయమని చెప్పకతప్పదు. కానీ ఇదే పరిస్థితులలో ప్రభుత్వ పనులు అంటే నెపంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు కావలసి ఇసుకను, సంబంధిత రెవెన్యూ అధికారులచే ఏవిధమైన అనుమతులు పొందకుండా, వారు తరలించే టిప్పర్లకు ప్రభుత్వ అవసరాలకు అంటే ఫ్లెక్సీ తగిలించి, ఇసుకను జగిత్యాలపట్టణానికి 24శ్రీ7నిత్యం అక్రమ రవాణా చేయడం కొంత ఆశ్చర్యకరంగా గోచరిస్తుందని చెప్పకతప్పదు. వాస్తవముగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టబడే ఎన్ఆర్ఈజీఎస్ పనులకు అవసరమగు ఇసుక అంచనాను వర్క్ ఎస్టిమేట్లో చేర్చబడటం మరియు అట్టి ఇసుక అంచనాకు అవసరమగు నిధులు కూడా సమకూర్చబడటం జరుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో వర్క్ ఎస్టిమేట్ లో చేర్చబడే అవసరమగు ఇసుకను, ప్రభుత్వ పనులు ఇసుకను ఏవిధమై అనుమతులు లేకుండ, సేకరించబడటం, ఇసుక అక్రమ వినియోగం అని చెప్పకతప్పదు. కావున జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు ఉపయోగించబడిన ఇసుక సేకరణ ఉచితంగా, అక్రమ మార్గాన తరలించబడుతున్నదని ఆశిస్తున్నారు తరుణంలో, ఇట్టి అక్రమ ఇసుక సేకరణకు సంబంధించి రెవెన్యూ శాఖ మరియు మైనింగ్ శాఖతో ప్రత్యేకంగా విచార జరిపించి, తగు చర్యలు తీసుకోగలరని మనవి.గతంలో స్టాక్ పాయింట్గా వినియోగింపబడినటువంటి ధరూర్ క్యాంప్ రామాలయం సమీపాన ఉన్నటువంటి కలెక్టరేట్ భవన సముదాయం వెనకవైపు ఉన్నటువంటి స్థలం స్థానికులు మరియు ప్రభుత్వపరంగా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న పరిస్థితులలో జగిత్యాల పట్టణంలోని గాని, సమీపాన గాని ఇసుక ని ఏర్పాటు చేయడానికి వేరే గుర్తు, అక్కడి నుండి ఇసుక, పంపిణీకి ప్రభుత్వం ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా ఖిఅందిం పజేయ వలసిన ఆవశ్యకత ఉందని చెప్పకతప్పదు.

### చేతకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఎన్నికల్లో చేతకాని హామీలు ఇచ్చి ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని బిజెపి నాయకులు కటకం వేణుగోపాల్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, రెండు ప్రభుత్వాలు తెలంగాణను మోసం చేశారు. అవకాశముండి అభివృద్ధి చేయక బిఆర్ఎస్ ప్రభుత్వం, నేడు మేము అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలను ఇస్తూ నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలం మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారని వేణుగోపాల్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ పరిపాలన కావాలని కోరుకుంటున్నారు రాబోవు రోజుల్లో విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధావులు, మహిళలు బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని, రాష్ట్రాన్ని కాపాడేది కేంద్ర సర్కార్ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్టలో బీజేపీ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు బిజెపికి ఓటు వేస్తారని బిజెపి నాయకులు వేణుగోపాల్ తెలిపారు.

### నర్సరిని పరిశీలించిన ఎంపిడివో

పర్వతగిరి, మే 6, ప్రభాతవార్త

సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈదురుగాలులు వలన మండలంలోని నర్సరీలపై వేసిన షెడ్ నెట్లు చెల్లచెదురు అయినందున ఎంపిడివో శంకర్‌నాయక్, ఎంపివో పాక శ్రీనివాస్, పర్వతగిరి మండల నర్సరీని సందర్శించి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు షేడే నెట్‌లను సరి చేసుకోవాల్సిందగా సూచనలు ఇచ్చారు.

# సిరిసిల్ల వార్త

## గంజాయి నిందితుడు హమ్మద్ అరెస్ట్

### జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన,రవాణా చేసిన సేవించిన వారి సమాచారం అందించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

ప్రభాకర్ జిల్లాలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై పటిష్ట నిఘా ఉందని జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ అన్నారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా కేసులో . హమ్మద్ వ్యక్తిపై జిల్లాలోని సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, తంగాలపల్లి, బోయినపల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్ లలో 15 కేసులు నమోదు కాగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో 04 కేసులలో,చందుర్తి పోలీస్ స్టేషన్లో 01కేసులో పరారీలో ఉండగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్లకి వస్తున్నాడన్న సమాచారం మేరకు హమ్మద్ పట్టణంలోని ఎల్లమ్మ చౌరస్తా వద్ద అరెస్ట్ చేసి విచారణ అనంతరం రిమాండ్ కి తరలించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు



చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విస్తృత కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని,గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం ఆర్ ఎస్ ఎన్ ఏ బి 8712656392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని తెలిపారు.ఎస్పీ వెంట సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కానిస్టేబుల్ ఇంతియాజ్ ఉన్నారు.

## అశోక చక్ర అవార్డు ఆసక్తి, అర్హత గల పోలీసులు దరఖాస్తు చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాత

వాస్వాతంత్ర దినోత్సవం 2025 నాడు సాహసోపేతంగా ప్రజలను కాపాడిన పోలీసులకు కేంద్ర హోం శాఖ అందించే అశోక చక్ర అవార్డు కోసం ఆసక్తి అర్హత గల పోలీసులు దరఖాస్తుల సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణలో సాహసోపేతంగా వ్యవహరించిన పోలీసు అధికారులకు కేంద్ర హోంశాఖ అవార్డులు అందిస్తుందని అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో తన ప్రాణాలు పణంగాపెట్టి అమరులు అయిన వారికి అశోక చక్ర, ప్రస్తుతమైన శౌర్యం ప్రదర్శించిన వారికి కీర్తి చక్ర, శౌర్యం ప్రదర్శించిన సిబ్బందికి శౌర్య చక్ర అవార్డులు ప్రధానించడం జరుగుతుందని తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు సిరిసిల్ల ఎస్పీ కి తమ దరఖాస్తులు నిర్ణీత నమూనాలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు ధైర్య



సాహసాల వివరాలు పూర్తిగా తెలియజేయాలని, జూలై 2024 నుంచి జనవరి 2025 మధ్యలో జరిగిన సంఘటన అయి ఉండాలని, ఫోటోగ్రాఫర్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సులభంగా డబ్బులు సంపాదించాలానే అత్యాశ చివరికి ఇబ్బందుల పాలు చేస్తుందని, సైబర్ నేరం జరిగిన గంట(గోల్డెన్ అవర్)లోపు 1930 నంబర్ , వెబ్ సైట్లో పిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే అవకాశం ఎక్కువ ఉంటుందని జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ అన్నారు.మీమొబైల్ ఫోన్ కి ఆఫర్లు,డిస్కౌంట్లు పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే



మెసేజ్ లకు,కొత్త నంబర్ల నుండి వచ్చే ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేస్తే మీ మొబైల్ హ్యాక్ అయ్యే అవకాశం ఉన్నందున వాటి పట్ల స్పందించవద్దని అన్నారు . సైబర్ మోసగాళ్ళు మిమ్మల్ని ట్రాప్ చేయడానికి ఫ్లిప్ చేయడానికి విభిన్నమైన కార్యనిర్వహణతో బయటకు వస్తున్నారని వాటిని కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధం అని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల తీయని మాటల వలలో పడి వ్యక్తిగత విషయాలు, ఫోటోలు అస్సలు ఇవ్వవద్దని,వ్యక్తిగత విషయాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఏమరుపాటుగా ఉండవద్దని ,సోషల్ మీడియా అకౌంట్స్ కి తప్పని సరిగా ప్రొఫైల్ లాక్ పెట్టుకోవాలని, సోషల్ మీడియా వేదికాకగా వేధిస్తే తక్షణమే పోలీస్ వారిని స్పందించాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### రైతుల కంట కన్నీరు ప్రభుత్వానికి కనబడుటలేదు

### ధాన్యం కొనుగోలులో రాజకీయ జోక్యం

### యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలి

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

గంభీరావుపేట మండలంలో కొనుగోలు కేంద్రాల పరిశీలనగంభీరావుపేట, ప్రభాతవార్త:ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు కంట కన్నీరు పెడుతున్న ప్రభుత్వానికి కనబడటం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలులో రాజకీయ జోక్యం ఎందుకని ప్రశ్నించారు. జిల్లాస్థాయి అధికారులకు ప్రభుత్వము పూర్తి స్వేచ్ఛ ఇవ్వనట్లయితే కొనుగోలు సాఫీగా జరుగుతుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అకాలముగా కురుస్తున్న వర్షాల మూలంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు కావస్తున్న కొనుగోలు మరియు రవాణా జరగడంలేదని తమ పరిస్థితి ఏమిటని పలువురు రైతులు మంత్రి ఎదుట తమ గోడు వెలగక్కారు. వానొస్తే కప్పుదామంటే తార్పాలిన్ కవర్లు లేక, వాటి అద్దెకే తడిసి మోపెడు డబ్బులు అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని మంత్రి తప్పుపట్టారు. రైతులకు సంబంధించి ప్రతి ధాన్యం డబ్బులన్నీ కేంద్రమే చెల్లిస్తుందని, ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వ నిరక్ష్యం ఏమిటని మండిపడ్డారు. రైతుల కన్నీళ్లు కనబడుట లేదా వాళ్ల గుండె రోదన వినబడుట లేదా అని ప్రశ్నించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 500 పైగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 45 రోజులు గడుస్తున్న ఇంతవరకు పూర్తి స్థాయిలో ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేయడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు జరిగి నెల రోజులైనా రైతుల ఖాతాల్లో పైసలు జమ చేయడం లేదని, ఇలా అయితే రైతులు ఎలా బతికేదని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో రాజకీయ జోక్యం ఎక్కువైందని, ఇదేమిటని ప్రశ్నించిన వాళ్లపై కేసులు పెడుతూ ప్రభుత్వము బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతుంటే నాతో ఏమి కాదు నా దగ్గర పైసలు లేవు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. తక్షణము రాష్ట్ర ప్రభుత్వము యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేసి, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన వడ్లతో సహా ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కలిగించాలని కోరారు. ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి, మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు గద్దమీది ప్రసాద్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, కృష్ణ కాంత్ యాదవ్ లతోపాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ పాకిస్తాన్ వలస దారులను దేశం నుండి వెంటనే తరిమి వేయాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:



భారత దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను దేశం నుండి బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వీర్నపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ ఐ శివకుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ లో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు గత నెల 22న కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక భారత పౌరుల ప్రాణాలు తీశారని ఈ హేయమైనా చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందన్నారు ఈ ఘటన జరిగిన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయని అన్నారు అదేవిధంగా తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా విసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీయులను వెంటనే గుర్తించి తక్షణమే తమ దేశం పంపివేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మాడుగుల లింబాద్రి, పోతరం నరేష్, బానోత్ శ్రీనివాస్, బానోత్ తిరుపతి, పెద్దరాజు, మామిండ్ల మోహన్, తౌటు రాజు, బోద వెంకటి, చింతల ప్రశాంత్, బానోత్ సంతోష్, బోద వెంకటేష్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వయసుపై ఆశాలకు అవగాహ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివాహ వయస్సుపై ఆశాలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఆశా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అవగాహనకు వైద్యులు జీవన జ్యోతి మంగళవారం పాల్గొన్నారు.ఆయా గ్రామాలకు చెందిన 42 మంది ఆశాలు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నివసించే తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన వయసులో వివాహాలు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలా చేయడం వల్ల పుట్టబోయే పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండడం తో పాటు అంగవైకల్యం లేకుండా జన్మిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలోహెచ్ ఈ వో వెంకటరమణ,సి హెచ్ వో శాంత,పి హెచ్ ఎన్ తార, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాకిస్తానీయులను వెనక్కి పంపే ప్రక్రియ వేగవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవా

మండలంలో పాకిస్తానీయుల వివరాలను సేకరించాలని బిజెపి నాయకులు మంగళవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఫహల్గాం సంఘటన ఒక క్రూరమైన ఘటనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఘటన తర్వాత ఉగ్రవాద చర్యకు ప్రతి చర్యగా పాకిస్తాన్ కు సంబంధించిన అన్ని దౌత్య విషయాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. పాకిస్తాన్ కి నీటిని నిలుపుదల విమానయాన నిలుపుదల నౌకాయాన నిలుపుదల మొదలగు విషయాలపై ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పాకిస్తాన్ పౌరులకు సంబంధించిన వీసాల రద్దు సంబంధించి గత నెల 25న ఉత్తర్వులు విడుదల చేశారాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని సాయి గౌడ్, మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ ,మామిడి హరీష్,తుమ్మనపల్లి కమలాకర్ రావు, మారవేణి రాజు,శ్రీశైలం, జనగం మాధురి, క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్, గజ్జల రమేష్, జంగిటి బాబు పాల్గొన్నారు

# వేములవాడలో భూ సేకరణ పనులు వేగంగా చేయాలి

- 50 ఏళ్లుగా రోడ్డు విస్తరణకు నోచుకోలేదు
- పనులు ఖచ్చితంగా పూర్తి చేస్తాం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వేములవాడ ఆలయ మార్గంలో పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతోపాటు 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి 30వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో 50 ఏళ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదరవుతున్నాయని గుర్తు చేశారు. ఈ సారి ఖచ్చితంగా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కింద 47 కోట్ల 80లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమా అయ్యాయని వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని తెలిపారు. వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూ సేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి త్వరగా అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీంల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూసేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకని వారంలో మొత్తం భూసేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మున్సిపల్ ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులున్నారు.

# బీర్పూర్ మండలంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పర్యటన

ఆకాల వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన

రైతులకు ఓదార్పు

బీర్‌పూర్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో పలు గ్రామాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా తుంగూర్ గ్రామంలో అకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను పరిశీలించి ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా వేయాలని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది పడి పోయిన పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు సూచించారు. మండలంలో అకాల వర్షాలతో చాలామంది రైతులను నష్టపోయారని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం అని రైతులందరూ తమ తమ పంట నష్టం వివరాలను అధికారులకు తెలియజేయాలని ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందెందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రేకులపల్లి గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు బోనాల జాతరలో పాల్గొన్నారు. ఎల్లమ్మ పట్నాలకు విచ్చేసినటు వంటి మాజీ మంత్రి జీవన్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకన్నారు. గౌడ కులస్తుల అందరితో కలిసి ముచ్చటించి గ్రామాలలో పంట నష్టం వివరాలను తెలుసు కున్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు మండలంలో అకాల వర్షాల వలన నష్టపోయిన పంటల వివరాలను మాజీ మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుపురి సుభాష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఏఎంసి డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ ఎంపీపీలు గుడిసె జితేందర్ యాదవ్, మాసర్తి రమేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అఖిల్ గౌడ్, అభిలాష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి మాజీ జడ్పిటిసి ముక్క శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ , మాజీ యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశ్వరి తిరుపతి, నవీన్ రావు, శ్రీను, రాజన్న ,శేఖర్ ,లక్ష్మణ్ గంగాధర్ , మాజీ సర్పంచ్ భూమరావు మొండయ్య శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వరి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ మంగళవారం రైతులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరతతో పాటు, లేబర్ సమస్య ఉందని, ప్రభుత్వం, అధికారులు రైతులకు సమస్యలు లేకుండా ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, డీసీవో మనోజ్ లకు పోన్ ద్వారా తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు ఆంజన్నను సన్నిధిలో ప్రముఖుల పూజలు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద కుటుంబ సభ్యులతో కలిసి రాగా వారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయ సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతేకాకుండా జగిత్యాల డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి శ్రీ స్వామివారి ని దర్శించు కున్నారు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను అందించి, సత్కరించారు, కొండగట్టు అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి సీఎన్‌జి పనులు
# వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని రూరల్ ప్రభాతవార్త:





వరంగల్-మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలో వేంపాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు పుట్టపాక మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఎక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు. మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మోనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన రూ.7 లక్షల 30 వేల విలువ గల 22, మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ 4 లక్షల 53వేల పిలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ లతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానం పాటించాలి

**సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



రైతులు వంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం కొత్తపల్లి మండలం బద్దిపల్లి రైతు వేదికలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యూరియా విరివిగా వాడడం వల్ల భవిష్యత్ తరాలకు నేల పనికిరాకుండా పోయే అవకాశం ఉందన్నారు.



వీలైనంత తక్కువగా రసాయనాలను వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల దిగుబడిలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. దుక్కి దున్నడం నుండి పంట కోత వరకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నాసిరకం, ఎరువులు పురుగుమందులు వాడకం వల్ల రైతు నష్టపోయే అవకాశం ఉందని, డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తెలిపారు. లాభాలు సాధించడంలో, నేల స్వభావాన్ని తిరిగి పొందడంలో పంట మార్పిడి విధానం ఉత్తమమైనదని అన్నారు. వరికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా చిరుధాన్యాలు, పండ్లు, పూల మొక్కలు, కూరగాయల పెంపకం వంటి వాటిని సాగు చేయాలని, తద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా విపరీతమైన కాలుష్యంతో పాటు వృక్ష సంపదకు వాటిల్లుతొందని వివరించారు. చెట్లను కాపాడాలన్నారు. అనంతరం సాగు విధానానికి అవలంబించవలసిన పద్ధతులపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ్క, శాస్త్రవేత్తలు ఉషారాణి, మధుకర్ రావు, శ్రావణి, విద్యా భాస్కర్, మదన్మోహన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని పల్లెల్లో నుండి తరిమి కొడదాం

**మండలంలో కొనసాగుతున్న జేఏసీ పోరుయాత్ర**

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలంలో జేఏసీ హుస్నాబాద్ వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర మంగళవారం రోజున నాలుగు గ్రామాల్లో కొనసాగింది. ఆయా గ్రామాలతో బాటు డ్రగ్స్ నిర్మూలనపై పోరుయాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలోని గత కొన్ని రోజుల నుండి సైదాపూర్, భీమదేవరపల్లి మండలాల్లో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేసుకున్న పిమ్మట చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పించారు. అదేవిధంగా చిగురుమామిడి మండలం లో అన్ని గ్రామాల్లోను నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోరుయాత్ర లో అన్ని గ్రామాలలో ఉన్న మహిళ లు ప్రజా ప్రతినిధులు, పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగస్వాములు కావాలని వారు కోరారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల విద్యార్థులు యువతీ,యువకులు శారీరకంగా, మానసికంగా నష్టపోతూ తల్లిదండ్రుల కష్టాలను గుర్తించకుండా చిన్నతనంలోనే ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులతో పాల్గొని మెదటి రోజు చిగురుమామిడి మండలాన్ని డ్రగ్స్ నిర్మూలన మండలం గా చేయాలని తెలంగాణ రాష్ట్రములోనే ఆదర్శ మండలంగా మార్చాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ నియోజకవర్గ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, కళాకారులు గాయకులు శంకర్ బృందం, జేఏసీ నాయకులు చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, కోడూరు శ్రీదేవి, వేముల జగదీష్, సత్యనారాయణ రెడ్డి, ఐకేపీ ఏపీ ఎం సంపత్, సీసీ లు సంపత్ ,సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకటమల్లు, ఆయా గ్రామాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, మండల సమాఖ్య నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**12న కళ్యాణం,15న బండ్లు, 16వ తేదీన రథోత్సవం**

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఆలయ కార్య నిర్వహణాధికారి కుండపర్తి రాజ్ కుమార్ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడ పత్రికను మంత్రి పొన్నం ఆవిష్కరించారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు విశేష సంఖ్యలో హాజరు కావాలని పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత, రాష్ట్ర హౌస్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ జీల సంపత్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 12న స్వామి వారి కళ్యాణం, 15న బండ్లు తిరుగుట, 16వ తేదీ శుక్రవారం రోజున రాథోత్సవం జరుగనున్నట్లు తెలిపారు.

# ప్రతిభ ఉన్న విద్యార్థినికి ప్రోత్సాహం

**-ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థిని ప్రోత్సహించి తన గొప్ప మనసును చాటుకున్నా**

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర.. ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షి కి లండన్ లోని గ్రీన్ విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువు చదవడానికి అవకాశం వచ్చింది. ఉన్నత చదువుల కోసం శతాక్షి విదేశాలకు వెళుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకవచ్చి ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుండే ఎమ్మెల్యే మేడిపల్లి శతాక్షికి ఆర్థిక సహకారం అందజేయాలని నిర్ణయించు కున్నారు. మంగళవారం కరీంనగర్ లోని తన నివాసంలో శతాక్షి ని అభినందించి, స్వంత ఖర్చులతో రూ. 70వేల విలువైన విమాన టికెట్ ను అందజేశారు. ఖండాంతరాలు దాటి చదివి, అంబేద్కర్ వలె భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని విద్యార్థినికి ఎమ్మెల్యే సూచించారు విమాన టికెట్ను అందజేసిన ఎమ్మెల్యేకు



శతాక్షీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మండల ప్రజలు అభినందించారు.

# కరీంనగర్ వార్త



## హస్తం గూటికి బిఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేరిక**

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ లు రామకృష్ణ కాలనీ మీసాల అంజయ్య, గొల్లపల్లి మాజీ సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య యాదవ్, నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ ని వీడి ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలం లోని మహాత్మా నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కవ్వం పల్లి చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండారు రమేష్, తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు, పోలు రాం, రమేష్, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, మామిడి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్,గోపు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దిలో పశువైద్య శిబిరం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెల్ది ,లింగాపూర్ గ్రామాలలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రెండు గ్రామాలలో 399 పశువులకు టీకాలను వేయడం జరిగిందని డా .అరవింద్ రెడ్డి, డా.సుష్మిత తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఉచిత వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంద రఫుల్ల విజయలక్ష్మి ్క,మమత,సంధ్యా రాణి,కిరణ్ ,అనిత ,కనకయ్య ,పోచయ్య, రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ, కారోబార్ మహేందర్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి పురుమల్ల సస్పెండ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:


Dr. G. Chinna Reddy

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గం ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ చర్యల కమిటీ చైర్మన్ చిన్నరెడ్డి,మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు..గతంలో షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతూ,పార్టీ నేతలతో అమర్యాదగా వ్యవహరిస్తున్నారని సూచించినప్పటికీ ప్రవర్తన మార్చుకోకపోవడంతోనే పార్టీ నుంచి పురుమల్ల శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు..

## సిఎం వ్యాఖ్యలు.. ఉద్యోగుల, ఉపాధ్యాయుల మనస్సును కలచివేసాయి..

### టిజిబిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్య..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న సుమారు మూడు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను వారి మనస్సును కలచివేసే విధంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉందని బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాం రాజయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాద్యాయులకు పెండింగ్‌లో ఉన్న డిఏలు, వారి సమస్యల పరిష్కారం చేస్తామని, ఇప్పుడు అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. కొంత మంది ఆవినీతి అధికారుల ఆస్తులపై ఏసిబి రైడింగ్ చేస్తే ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు అవకాశం



ఉంటుందన్నారు. సిపిఎస్ విదానాన్ని రద్దు పర్చి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాద్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రూపొందించి, ఉపాద్యాయుల సమస్యలకు పరిష్కారం చేపాలన్నారు. పదవి విరమణ పొందిన ఐఏఎస్ అధికారుల సేవలకు స్వస్తి పలికి నోటిఫికేషన్ విడుదల చేసి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. తక్షణమే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నేరవేర్చకపోగా, పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు, పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని రాజయ్య డిమాండ్ చేసారు.

## దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తానీలను వారి దేశాలకు పంపివేయాలి..

### తహసిల్దార్‌లకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారతదేశంలో అక్రమంగా ఉంటున్న, పాకిస్తాన్ దేశీయులను వెంటనే వారి దేశాలకు పంపించివేయాలని, దేశ భద్రతను కాపాడాలని బిజెపి నాయకులు తూర్పాటి రాజు, కొలకాని రాజులు అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మండల తహసిల్దార్ కార్యాలయాలలో బిజెపి నాయకులు తహసిల్దార్‌లకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ పహాల్గామ్‌లో గత నెల 22న పాకిస్తాన్, ఐఎస్ఐ శిక్షణ పొందిన మతోన్మాద ఉగ్రవాదులు భారతీయులపై ముఖ్యంగా హిందువులపై కాల్పులు జరిపి 26మంది అమాయకులైన భారతీయుల్ని చంపిన చర్యను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిదన్నారు. ఇలాగే పాక్ కవ్వింపు చర్చలకు పాల్పడితే భారత్ యుద్ధం ప్రకటిస్తే అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ మెజార్టీ దేశాల మద్దతుతో పాకిస్తాన్‌ని ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని బహిరంగంగా ప్రకటించాయన్నారు. ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పాక్ జాతీయులను గుర్తించడంలో మీనమేషాలు లెక్కించడం శోఛనీయమన్నారు. మనదేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ దేశస్తులను వెంటనే వారి దేశానికి పంపాలని, ప్రధాని నరేంద్ర మోడి యుద్ధం కొరకు ఏ నిర్ణయం తీసుకుంటారో అనే భయంతో పాకిస్తాన్‌లో ఉగ్రవాదులు భయంతో వనికిపోతున్నారన్నారు. ఈ దేశంలో ఉంటున్న పాకిస్తాన్ మీద ప్రేమను చూపిస్తున్న పాకిస్తాన్ ప్రేమికులు ఎవరున్న ఈ దేశం నుండి వెళ్లిపోవాలని వారు కోరారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాక్ జాతీయులను అన్ని జిల్లాల్లో దేశం నుంచి తరలికొట్టాలని, అన్ని రాష్ట్రాలకు నరేంద్రమోడి ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ గత నెల 25న ఇచినచన ఆధేశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురినతంచి వారిని వారి దేశాలకు పంపేంఉదకు చర్చలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, రావుల వేణు, గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకట్ రెడ్డి, నరేందర్ రావు, శశిధర్, రమేష్, గణేష్, సంపత్, స్వామి, అశోక్, రాజేష్‌ఠాకూర్, ఇటుకల స్వరూప, శివన్న, రవి, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## కార్మికుల న్యాయమైన డిమాండ్ల అమలుకు.. ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మె..

### మున్సిపల్ కార్మికులు కమీషనర్‌కు సమ్మె నోటీస్ అందజేత..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ;;

శతాబ్దకాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4లేబర్ కోడ్‌లుగా తీసుకుచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని తక్షణమే 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఈ నెల 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలిపేందుకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్




కమీషనర్ మహ్మద్ అయాజ్‌కు మంగళవారం మున్సిపల్ కార్మికులు సమ్మె నోటిస్ అందజేసారు. ఈ సందర్బంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మిక సంగాల ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమిష్టి బేరసరాల శక్తి, ఉద్యోగ భద్రత, ఉపాది, కార్మిక శాఖ సైతం 4లేబర్ కోడ్‌లు జరిగితే నిర్వీర్యం అవుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలును రద్దు చేసి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ ఆపాలని, కాంట్రాక్ట్ విదానం రద్దు చేసి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, 8గంటల పనిదినాన్ని అమలు చేయాలన్నారు. బోనస్, ఈఎస్ఐ చట్టాలలో వేతన సీలింగ్ పరిమితిని పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సీలో కనీస వేతనం 25వేలుగా నిర్ణయించాలన్నారు. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి, నైపుణ్యతను గుర్తించి, జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరి ఇన్‌స్పెక్టర్‌లుగా, కంప్యూటర్ అపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన ఖర్చులు నిమిత్తం 30వేల రూపాయలు అందజేయాలన్నారు. వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలన్నారు. స్వచ్ఛ ఆటో, అర్టికల్చర్, హరితహారంలో పనిచేస్తున్న కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా 16వేల వేతనం చెల్లించాలన్నారు. ఆదివారాలు, పండుగల సందర్బంగా అందరికి ఏవిదంగా వర్తిస్తాయో.. తమకు సైతం సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికి డబుల్ బెడ్‌రూం, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని కార్మికుల ఈ న్యాయ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పారిశ్రామిక వివాదాల చట్టం 1947లోని సెక్షన్ -22, సబ్ సెక్షన్ 1ని అనుసరించి ఈ సమ్మె నోటిసును అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక యూనియన్ అధ్యక్షులు దొడ్డె రాజు, నాయకులు కొమల రవి, డి నరేందర్, మోతే రమేష్, సారయ్య, ఎ సంపత్, ఎస్ పద్మ, డి మహేష్, వి సరోజన, ప్రశాంత్, బూడిద నరేష్, వెంకటేష్, మహారాష్ట్ర శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:

సోమవారం రాత్రి సంభవించిన గాలివానకు మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సుకాషి యాదగిరి హనుమాన్ మాలతో రాత్రి హనుమాన్ ఆలయం వద్ద నిలబడగా గాలి వాన కు ఒక్కసారిగా వేప చెట్టు మండ మీద పడడంతో గాయాల పాలు కావడంతో సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మార్కెట్ డైరెక్టర్ రషీద్, కాంగ్రెస్ నేతలు ఉపేందర్ రెడ్డి, మండల గట్టయ్యలు మంగళవారం ఆసుపత్రిలో బాధితుడు యాదగిరిని పరామర్శించారు.



## హుజూరాబాద్ వార్త



## కేజిబివి నందు సమ్మర్ క్యాంపు ప్రారంభించిన డీఈవో వాసంతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా విద్యాధికారి వాసంతి, జిసిఈఓ సునీత, మండల విద్యాధికారి కె. శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ అర్చన లు సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.... ఈ క్యాంపు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుతున్న 6వ తరగతి నుండి 9వ



తరగతి చదివే విద్యార్థులకు ఉపయోగకరమైన నైపుణ్యాలను నేర్పడానికి ఉద్దేశించబడిందని అన్నారు. క్యాంపులోని కార్యక్రమాలు కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్, యోగ, కాలిగ్రాఫి, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథ్స్, మోరల్ ఎడ్యుకేషన్ ఆర్ట్, క్రాఫ్ట్ వంటి అంశాలతో కూడిన నైపుణ్యాల చేత మెలకువలు నేర్పుటకై రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం అని అన్నారు. ఇట్టి సమ్మర్ క్యాంపునకు జిల్లాలోని వివిధ కేజిబివి విద్యాలయం నుండి 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మర్ క్యాంపు మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించబడునని స్పెషల్ ఆఫీసర్ అర్చన తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో భాగంగా మంగళవారం విద్యార్థులకు కాలిగ్రఫీ సెషన్ ను డిడ్డి సతీష్ ఆసక్తికరంగా బోధించారు. ఈ సెషన్ లో విద్యార్థులు అందమైన అక్షరాలు, వాఖ్యలను రాయడం నేర్చుకున్నారు. కాలిగ్రఫీ అనేది ఒక కళారూపం, ఇది అక్షరాలను అందంగా, కళాత్మకంగా రాయడాన్ని కలిగి ఉంటుంది. డిడ్డి సతీష్ విద్యార్థులకు వివిధ రకాల ఫాంట్లు, రచనా శైలులను పరిచయం చేసి, వాటిని ఎలా రాయాలో చూపించారు. సెషన్ లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి కాలిగ్రఫీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి చాలా ప్రాక్టీస్ చేశారు.

## నూతన తహశీల్ధార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండల తహశీల్ధార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చలమల్ల రాజు ని మంగళవారం స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కమిటి జనరల్ సెక్రెటరీ చైతన్య రమేష్, సంధ్యా నవీన్, సెక్రటరీ సజ్జు, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, మండల కమిటీ ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డు అధ్యక్షులు మొలుగూరి రమేష్, యువజన నాయకులు ప్రవీణ్, జావీద్, శివ, శ్రీకాంత్, భాను, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# యుడిఐడి నెంబర్‌పై ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యుడిఐడి నెంబర్‌పై ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూనిక్ డిసేబిలిటీ ఐడి జారీపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఒ నరేందర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ, అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికేట్లకు యుడిఐడి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యుడిఐడి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యుడిఐడి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యుడిఐడి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యుడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టు వ్యాధిగ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యుడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యుడిఐడి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



నూతనంగా యుడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యుడిఐడి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. యుడిఐడి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రాంతంలో అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారికి బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మారణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని సూచించిందని, ఈ నిర్ణయం ఏప్రిల్ 27,2025 నుండి అమలులోకి వచ్చిందని, పర్యాటక వీసా, వ్యాపార వీసా, ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, తెలిపారు. ఈ వీసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని సూచించిందని, పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించి, గుర్తించి బద్ద వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, శంకర్, వొళ్లే తిరుపతి, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి కుమార్, గాండ్ల రాజేశం, వేణు, అంజి, శివ, సాయి, తిరుపతి, మహేష్ కుమార్, సురేష్ నాయకులున్నారు.

# పెద్దపల్లి వార్త

## విశ్వభారతి విద్యార్థులకు అభినందనలు


గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎస్ఎస్‌సి 2025 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విశ్వభారతి విద్యా సంస్థలు విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులను రామగుండం ఎమ్మెల్యే అభినందించారు. విశ్వ భారతి విద్యా సంస్థల విద్యార్థులు ఎం.జశ్వంత్ 582, వి.చరణ్ 564, ఇ.రాజ్‌కుమార్ 559, టి.కావ్య 558, జెవెల్ వర్ధన్ 556, బి.నాగధీరజ్ 552 మార్కులు సాధించగా, ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్వ భారతి విద్యా సంస్థల ఛైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని విఠల్ నగర్‌లోని సంస్థ కార్యాలయంలో అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిట్టెటి మోక్ష ఆర్విక్ రెడ్డి జన్మదినం సందర్భంగా దాతలు నాన్నమ్మ తాతయ్య సునీత శ్రీనివాస్ రెడ్డి, తల్లిదండ్రులు విక్రమ్ రెడ్డి సౌమ్య దంపతులు మంగళవారం 5 నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, 26 కిలోల చొప్పున బియ్యం బ్యాగులను మంగళవారం అందజేశారు. అదేవిధంగా అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిత్య అన్నదాన సేవా కార్యక్రమాలకు వారి వంతు సహాయంగా 50 కిలోల రైస్ బ్యాగ్‌ను, కిరాణ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మీసాల సతీష్ కుమార్, నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలను కలుపుతూ బస్సును నడపాలి

**కురుమ యువసేన అధ్యక్షులు గుంటి శంకర్**

జూలపల్లి, ప్రభాతవార్త: కాళేశ్వరం పెద్దపల్లి కొండగట్టు వేములవాడ జమ్మికుంట ఓదెల వయా జూలపల్లి మండలం మీదుగా గూడెం ధర్మపురి వరకు బస్సును నడపాలని అలాగే పెద్దపల్లి, మంథని, కాటారం, మహదేవపూర్, జూలపల్లి, ఎలిగేడు, ఓదెల, జమ్మికుంట, సుల్తానాబాద్, ధర్మారం, రామడుగు, గంగాధర, బోయినపల్లి మండల కేంద్రాల ప్రజలతో పాటు, పరిసర ప్రాంతాల గ్రామీణ ప్రజలు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాళేశ్వరం, కొండగట్టు, వేములవాడ, ఓదెల, గూడెం, ధర్మపురి ఇలాంటి పుణ్యక్షేత్రాలను నిత్యం ప్రజలు దర్శించుకున్నందున ఒక బస్సును ఈ మండలాలను కలుపుతూ నడిపించాలని మేనేజింగ్ డైరెక్టర్ కు లేఖను అందించామని కురుమ యువసేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుంటి శంకర్ తెలిపారు. ఈ విధంగా బస్సులు నడిపినచో ఇటు ప్రజలకు అటు ఆర్టీసీ అధికారులకు ఆదాయం సమకూర్చడంలో ప్రజల సౌకర్యాన్ని తీర్చడం సులభతరం అవుతుందని తెలిపారు.

## అనర్హులను ఎంపిక...అర్హులకు మొండి చేయి

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఎంపీడీవోకు వినతి పత్రం**

ప్రభాతవార్త ఎలిగేడు: ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన జల్లి రమేష్ తనకు ఇల్లు లేక పూరి గుడిసెలో తన భార్య పిల్లలతో నివాసం ఉంటున్నానని అర్హులైన నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని మంగళవారం ఎంపీడీవో భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు నాకు ఇల్లు నిర్మించుకోవడానికి స్థలమున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాకు ఇల్లు మంజూరు లిస్టులో పెట్టలేదా అన్నారు కాంగ్రెస్ కార్యకర్తలకు ఇల్లు పెట్టారని వినతిపత్రంలో ఆరోపించారు ఈ విషయమై ఎంపీడీవో వివరణ కోరగా ముప్పిరి తోట గ్రామానికి చెందిన జల్లి రమేష్ ఇందిరమ్మ ఇల్లు లిస్టులో తన పేరు పెట్టలేదని వినతి పత్రం ఇచ్చాడు అన్నారు



## గ్రామీణ గొలుసు రోడ్లకు కోట్ల రూపాయల నిధులు

**ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త ఎలిగేడు:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ రోడ్ల నిర్మాణానికి లింకు రోడ్లకు గొలుసురోడ్లకు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రోడ్లు వేస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు మంగళవారం ఎలిగేడు మండలం శివ పెల్లి నుండి నరసయ్య పల్లి ఎస్సీ కాలనీ వరకు రెండు కోట్ల 40 లక్షల సిసిఆర్ నిధులతో చేపట్టనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రోడ్లు నిర్మించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఉంటుందన్నారు శివ పల్లె నుండి సుల్తాన్పూర్ రోడ్డు పనులు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రోడ్లు నిర్మిస్తే రోడ్లపై నడిపి రోడ్లను చెడగొడుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూం పనులు శరవేగంగా పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



డబుల్ బెడ్ రూం పనులు శరవేగంగా పూర్తి చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని రాంపల్లి, చందపల్లిలోని డబుల్ బెడ్ రూంల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మంచినీటి వాటర్ ట్యాంక్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్డు పనులు పూర్తి కావస్తున్నాయని, సంబంధిత గుత్తేదారులకు పనులు వేగం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాకిస్తానీలను భారత్ నుండి పంపివ్వాలి

ప్రభాతవార్త ఎలిగేడు:



భారతదేశంలో ఉంటూ పాకిస్తాన్ తీవ్రవాదులకు మద్దతుగా చాప కింద నీరులా ఉంటున్న పాకిస్తానీలను భారత్ నుండి తరిమివేయాలని బిజెపి నాయకుడు కలవల శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం పెద్దపెల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు ఎలిగేడు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ లోని హిందువులను టార్గెట్ చేసి మారణకాండ చేశాక పాకిస్తానీయుల వీసాలను రద్దు చేసేందని గడువు ముగిసిన పాకిస్తానీలను భారత్ నుండి వెళ్లగొట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో అడ్డగుంట తిరుపతి గౌడ్ శ్రీనివాస్ బోగ రమేష్ ప్రతాప్ కోదూరు శ్రీనివాసులు పాల్గొన్నారు

# నూకపల్లిలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం నూక పెల్లి గ్రామంలో ఎల్లమ్మ అలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయంలో పట్నాల పండుగ ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ఎల్లమ్మ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆయనతోపాటు నాయకులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, శనిగారపు తిరుపతి, మిలిటరీ శీను, కనకట్ల జలంధర్, శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగ రెడ్డి, తోట్ల చంద్రశేఖర్, కంచర్ల లక్ష్మణ చారి, హరినాథ్, కొండబత్తిని అనిల్, అగంతపు వంశీ, మేక లక్ష్మణ్ , నేరెళ్ల సతీష్ రెడ్డి సుల్తాన్ సుదర్శన్ ,తుంగపల్లి మోహన్, మారంపల్లి గంగాధర్, సైదల అంజయ్య మర్రి లక్ష్మణ్, భూమయ్య, చెట్టుపల్లి నరేష్, బండి రవి, బివి రమణ పాల్గొన్నారు



## చదువుతోపాటు వినూత్నంగా ఆలోచించడం మొదలు పెడితే నూతన ఆవిష్కరణలు

### అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజు


పెద్దపల్లి, ప్రభాతవార్త:




విద్యార్థులు చదువుతోపాటు వినూత్నంగా ఆలోచించడం మొదలు పెడితే నూతన ఆవిష్కరణలకు పునాది అవుతుందని ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నో స్పార్క్ 2025 జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియంను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రాజెక్ట్ ఎక్స్పో టెక్నికల్ ప్రాజెక్ట్స్ అంశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో యువ ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు చదువుతో పాటు దేశంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలను గమనిస్తూ వారిలో ఆలోచన శక్తి ఏర్పడాలని సూచించారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఒట్ల అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో ఒక్కరోజు జాతీయ స్థాయి టెక్నో స్పార్క్ 2025 టెక్నికల్ సింపోసియం నిర్వహించడం ద్వారా వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి యొక్క ప్రతిభను వెలికి తీసే విధంగా కార్యక్రమాలు రూపొందించి వారికి ఒక అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, తెలంగాణకు చెందిన వివిధ కళాశాల విద్యార్థులు టెక్నికల్ సింపోసిజంలో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క అంశాలను ప్రదర్శించారని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్స్, నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఎ. సురేష్, రాజిరెడ్డి, ఇతర విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, స్వాతి, ప్రభాకర్, పద్మిని, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## పాకిస్తానీలను వెంటనే బహిష్కరించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో జరిగిన టెర్రరిస్టుల దాడిలో అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని ,భారతదేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర బిజెపిపార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో చొప్పదండి తహశీల్దార్ నవీన్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని ప్రశాంత్,జిట్టా కుమార్,అర్గవెల్లి శ్రీనివాస్ ,చల్లా అనూష్,గుర్రం సమర సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

మల్యాల, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది, వేసవి సెలవులు కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు కొండగట్టు ఆలయానికి తరలివచ్చారు, ఈ సందర్భంగా సాధారణ భక్తులతో పాటు హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములతో శ్రీరామ జయ రామ జయ జయ రామ నామస్మరణతో మారుమోగింది, భక్తుల రద్దీ ఉండడం వల్ల ప్రత్యేక దర్శనం లైన్లు కూడా నిండిపోగా, శ్రీ స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో అధికారులు భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు



## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర.. ప్రభాతవార్త:



గంగాధర మండలం వెంకంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి భరోసా కల్పించిన ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తాం. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులెవ్వరు ఆందోళనకు గురికావద్దు. తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసి, ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే, సంబంధిత శాఖ అధికారులు, లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. ఎమ్మెల్యే వెంటా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, నాయకులు బైరెట్టి సంపత్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

తొర్రూరు,మే 06,ప్రభాతవార్త

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాల తిరుపతి రెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పైండ్ల సోమయ్య,పైండ్ల మహేందర్‌ల పైండ్ల కేశమల్లు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సహకారంతో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు బాధిత కుటుంబాలకు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామన్నారు.

# చొప్పదండి వార్త



## అక్రమ కలప కలిగిన వ్యక్తికి రూ.30 వేల జరిమానా విధించిన అధికారులు

మల్యాల, ప్రభాతవార్త:





మల్యాల మండల కేంద్రంలోని కొత్తపేట సమీపంలో మద్దె నపల్లి పుల్లయ్య అనే వ్యక్తి ఇంట్లో అక్రమ కలప నిల్వ ఉందన్న సమాచారం మేరకు మంగళవారం అటవీ శాఖ జగిత్యాల డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు, ఈ సందర్భంగా పుల్లయ్య నిల్వ ఉంచిన ఇంట్లో అక్రమ కలపను గుర్తించినట్లు అధికారి శ్రీనివాస్ తెలిపారు, ఎటువంటి అనుమతులు లేకుండా ఉన్న అక్రమ టేకు కలప పట్టుకొని రూ,30 వేల జరిమానా విధించినట్లు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి తెలిపారు, ఎవరైనా అక్రమంగా కలప రవాణా చేసినా,దాచిపెట్టినా, అటవీ ప్రాంతంలో నరికివేతకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఆయనతోపాటు ఫారెస్ట్ బీట్ అధికారి నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

చిన్నగూడూరు,మే 6,ప్రభాతవార్త




మండలంలోని జయ్యారం పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణా తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ ఉపాధ్యాయ బృందంతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారికి అల్పాహారం కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి సంతోష్ జయ్యారం పాఠశాలను సందర్శించి విద్యార్థులు వేసవి శిక్షణలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు తేజోన్నతరెడ్డి, రామకృష్ణ, ఉపేందర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సునిత, శ్రీనివాస్, స్వామినాథ్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య సంఘాలు ముందుకు వస్తే రైస్ మిల్లు మంజూరికి కృషి

**-ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణి**

**-ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళనలు చెందవద్దు**

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:



ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని సీఎం సహాయనిధి నుండి మంజూరైన 22 చెక్కులను నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా కృషి చేస్తుందన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో7 లక్షల పైచిలుకు రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎల్ ఓ సి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లుమంజూరు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కోటి 43 లక్షలతో 90 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో 108 అంబులెన్స్ మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ భూమిలో నివాసం ఉండి యాజమాన్య హక్కులు లేని వారికి రానుర్నోజుల్లో వారికి హక్కులు కల్పిస్తామని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. మొదటి దశలో ఇళ్లులోని వారికి రెండవ దశలో ఇల్లుమంజూరు చేస్తామన్నారు. రైతులకు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎఓ ప్రయదర్శిణి, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, కొమురె శంకర్, తుం జలపతి, గండి నారాయణ, సూర యాదయ్య, దాసరి గంగారాజం, అభిలాష్, గంగాధర్, ఎర్రం రాజలింగం, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ తో పాటు తదితరులుపాల్గొన్నారు.

## 45 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

బిజెపి మండల సంస్థాగత నిర్మాణం అధ్యక్షుడు, మండల పదాధికారులతో కలిసి 45 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ సూచించారు. కొనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్కాల్కర్ బాలాజీ ఆధ్వ్యంలో సంఘటన సంరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పధాధికారులు 12 అనగా ఉపాధ్యక్షులు నలుగురు, ప్రధాన కార్యదర్శులు ఇద్దరు, కార్యదర్శులు నలుగురు, కోశాదికారి ఒకరు తెలిపారు. కనీసం ఇద్దరు ఎస్సీ, ఎస్టీ, పది మంది మహిళలు తప్పనిసరిగా ఉండాలని, ఈ మండల కమిటీలో పదాధికారులు లేదా సామాజిక



సమతుల్యత పాటించాలని తెలిపారు. అదేవిధంగా 5 పోలింగ్ బూత్‌లకు కలిపి ఒక క్తి కేంద్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

## రాజన్న కోడెలకు పశుగ్రాసం

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం మర్దనపేట గ్రామానికి చెందిన ముంద్రాయి విజయ్ కుమార్ అనే రైతు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కోడెలకు పశుగ్రాసం మంగళవారం పంపారు. ఒక లారీ లోడ్ పశుగ్రాసాన్ని తనవంతుగా రాజన్న కోడెలకు ఆయన అందించారు. ఈ మేరకు రాజన్న ఆలయ శాఖ వారికి ఈ పశుగ్రాసాన్ని అప్పగించారు.

## ఈ నెల 8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 8 నుంచి అండర్ 19 జూనియర్ ఓపెన్ టూ ఆల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా టోర్నీకి సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు మే 7వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 8 నుంచి మొదలయ్యే పోటీల్లో జూనియర్ విభాగం జట్లకు మ్యాచ్‌లు జరుగుతాయని, జూనియర్స్ విజేతకు రూ.10 వేల నగదు బహుమతి, రన్నరప్‌కు రూ.5వేలు అందజేస్తారని తెలిపారు. సీనియర్స్ విభాగంలో విజేతకు రూ.12 వేలు, రన్నరప్‌కు రూ.6 వేలు అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు, రిజిస్ట్రేషన్ల కోసం 9866507870, 9177964751, 7396831317, 837645702 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## కార్మికుని కుటుంబానికి రూ.82లక్షలు ఇచ్చేందుకు అంగీకారం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో సోమవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు వికాస్ కుమార్ కుటుంబానికి 82 లక్షల వరకు నష్ట పరిహారం చెల్లించేందుకు అంగీకారం కుదిరిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎంఎ గౌస్‌లు ఒక ప్రకటన లో తెలిపారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయొద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ సోమవారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో పేర్కొన్న విషయం తెలిసిందేనని, మంగళవారం మృతి చెందిన వికాస్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు సింగరేణి యాజమాన్యం సమక్షంలో యూనియన్ నాయకులకు, ఓసిపి 5 పిసి పటేల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిగాయని, చర్చల్లో పిసి పటేల్ కంపెనీ 42 లక్షలు, ఇన్సూరెన్స్ కింద సింగరేణి యాజమాన్యం భాద్యత తీసుకొని 30 నుంచి 40 లక్షల వరకు నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని అంగీకారం తెలిపారని వారు పేర్కొన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత వికాస్ కుమార్ కుటుంబానికి అప్పజెప్పారు. ఈ చర్చల్లో ఏఐటియుసితోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త

ఈ నెల 20న నిర్వహించే అఖిల భాతర సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎచ్‌సీలో సమ్మెను విజయవంతం చేయడానికి అశావర్కర్లతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...బ్రిటీష్ పరిపాలనకాలములో పోరాడిసాదించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ శక్తులకు ప్రస్తుత పాలకులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు.




## రాజన్నను దర్శించుకున్న ఐఆర్ఎస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని రంజిత్ ఐఆర్ఎస్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సా ్వమివారికి కోడె మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో వారికి వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ కండువా కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేమలువాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. దేవస్థానం ఓపెన్ స్లాబ్ హాల్‌లో యూనియన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్, వివి.రామ్ కిషన్ రావు, వాసాలమర్రి గోపి, పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్, కోశాధికారిగా గట్టు గౌతం, సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి.సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేష్, ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్, గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్నగారి శ్రీనివాస్, వెల్ది సంతోష్, కె.వెంకటయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎం.వెంకటలక్ష్మి, గోపన్నగారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్.కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆరెల్లి రాకేష్, డి.మమత, జె.కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను సొంత సమస్యగా భావించి, నెరవేర్చే దిశగా నూతన కార్యవర్గం పని చేస్తుందని, యూనియన్‌కు ఉద్యోగులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## రాజీవ్ యువశక్తి ఇంటర్వ్యూలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలో రాజీవ్ యువశక్తి ఇంటర్వ్యూలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 968 మందికి ఇంటర్వ్యూలు చేపట్టారు. మండలంలో మొత్తం 2700 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో నుంచి 968 మందికి ఇంటర్వ్యూలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్ రెడ్డి, ఎపిఎం సుమన్, ఆంధ్రబ్యాంక్ మెనేజర్ సందీప్, బ్యాంక్ ఆఫ్ బరోడా మెనేజర్ దిలీప్ పాల్గొన్నారు.



# పాకిస్తానీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి**

**కాశిపేట లింగయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



భారత్‌లో అక్రమంగా ఉంటున్న పాకిస్తానీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, కాశిపేట లింగయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్షకు మంగళవారం వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిపి దాడిలో అమాయక్కులెన 26 మంది పర్యాటకులు మృతి చెందారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న, వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులందరినీ వెంటనే గుర్తించాలని, ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన, తీవ్రమైన అంశం కాబట్టి అటువంటి వ్యక్తుల వివరాలను ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని, అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకోవాలని అన్నారు. ఇది చాలా సున్నితమైన అంశమని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, జంగ చక్రధర్ రెడ్డి, కన్నం అంజయ్య, కందుల సంధ్యారాణి, పల్లె సదానందం, వర్ష సమ్మయ్య, ఎల్లంపల్లి శ్రీనివాస రావు తదితరులున్నారు.

## ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యం, యూనియన్‌కు మధ్య ఒప్పందం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో కార్మికుల సమస్యలపై యాజమాన్యం, యూనియన్ మధ్య అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో అనేక పర్యాయాలు సుదీర్ఘంగా జరిగిన చర్చల అనంతరం సోమవారం త్రైపాక్షిక ఒప్పందం జరిగిందని ఆర్ఎఫ్‌సిఎల్ కార్మిక సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బి.బిక్షపతి తెలిపారు. అదనపు పనికి ఓవర్ టైం చెల్లించడానికి, ఉద్యోగులందరికీ క్రమ పద్ధతిలో వారాంతపు సెలవు ఇచ్చేందుకు ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు. ఈ చర్చల్లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మహమ్మద్ యూసుఫ్, ఆర్ఎఫ్‌సిఎల్ కార్మిక సంఘం అధ్యక్షులు శివ్ ప్రకాష్ ప్రజాపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.బిక్షపతి, ప్రధాన కార్యదర్శి అభిషేక్ సింగ్, కోశాధికారి అనిర్బన్ చక్రవర్తి, ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం తరుపున మెనేజర్ హెచ్ఆర్ మయూక్ ధావన్, అసిస్టెంట్ మెనేజర్ హెచ్ఆర్ అజయ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయులు వెంటనే వెళ్లిపోవాలి

ఓదెల ప్రభాతవార్త:



దేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓదెల మండల తహసిల్దార్ సునీత కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది అలాగే వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించారు.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో మరియు ఓదెల మండలంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మున్సిపల్ కమిషనర్ మండల తహసిల్దార్, పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరారు ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని కారంగుల శ్రీనివాస్ హెచ్చరించారుఈ కార్యక్రమం లో ఓదెల మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మెరుగు రంగన్న,రాంనేని రాజేంద్రప్రసాద్,ఎంబడి కుమార్,వంగరి చందు, పోలోజో శ్రీహరి, దూరశెటి లక్ష్మణ్, మద్దెల అజయ్, తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులపై చర్యలు తీసుకోవాలని రామగుండం రెవెన్యూ ఇన్‌ఛార్జి శ్రీపాద ఈశ్వర్‌కు బిజెపి నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొమారపు లావణ్య మాట్లాడుతూ పెహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుంచి వెళ్ళిపోవాలని సూచించిందని, ఈ నిర్ణయం ఏప్రిల్ 27, 2025 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. పర్యాట, వ్యాపార, ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, ఈ వీసాలతో ఉన్న వారందరిని వెళ్ళిపోవాలని సూచించిందని తెలిపారు. ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఇక్కడ అక్రమంగా 1ఉంటున్న వారిని గుర్తించేందుకు కార్డన్ సర్చ్ నిర్వహించాలని, ఎవరైనా పాకిస్తాన్ పౌరులను గుర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్షి మనర్సయ్య, సీనియర్ నాయకులు మహావాది రామన్న, మండల అధ్యక్షులు గోపగోని నవీన్, కైబెరం కుమార్, ఇదునూరి మల్లేష్, శ్రవణ్ రాజు తదితరులున్నారు.

## కొత్త కూరగాయల మార్కెట్ నుండి చికెన్, ఫిష్ దుకాణాలను తరలించాలి

**ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని కొత్త కూరగాయల మార్కెట్ నుండి చికెన్, ఫిష్ దుకాణాలను తరలించాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. కొత్త కూరగాయల మార్కెట్‌లో కూరగాయల హోల్సేల్ దుకాణాలతోపాటు చికెన్, ఫిష్ హోల్సేల్ దుకాణాలు నడవడం మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేగాకుండా చికెన్, ఫిష్ సంబంధించిన వ్యర్థాలను పక్కనున్న నాళాలో వేయడం మూలంగా మురుగు వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఎమ్మెల్యే కొత్త కూరగాయల మార్కెట్‌ను రిపేర్ చేయిస్తున్న క్రమంలో కొత్త కూరగాయల మార్కెట్ పూర్తిగా హోల్సేల్, రిటైల్ కూరగాయల దుకాణదారులకు కేటాయించి, చికెన్, ఫిష్ దుకాణాలను ఇక్కడి నుండి తరలించి, వాటిని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, నగర కమిషనర్ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని చికెన్, ఫిష్ మార్కెట్లను తరలించాలని అన్నారు.

# మంథని వార్త

## ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు. మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో పనులు చేస్తున్నారని కనీస సౌకర్యాలైన మంచినీరు నీడ సౌకర్యం కల్పించడం లేదని మెడికల్ కిట్లు అందుబాటులో లేవని వీటిని ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు అలాగే పనిముట్లు ఇవ్వాలని కొలతలు తగ్గించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజయ్య, తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యంకు గుర్తింపు సంఘం సమ్మె నోటీసులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి జిఎం పర్సనల్, పిఎం అండ్ ఐఆర్ కవితా నాయుడుకు మంగళవారం గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నాయకులు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ!! కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చాయని, అందులో భాగంగా సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని జోడిస్తూ యాజమాన్యంకు సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని, సింగరేణిలో పని చేస్తున్న కార్మిక వర్గం మే 20న జరిగే ఒక రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వైవి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.సారయ్య, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, నాయకులు రమణమూర్తి, మల్లికార్జున్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాగమయ్య దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి క్షేత్రంలోని నంది విగ్రహం

సమీపాన గల నాగమయ్య దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొదటిరోజు దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మపురికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు కొరిడె చంద్రశేఖర్ శర్మ , కొరిడె రఘునాథ్ శర్మల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే ఇట్టి కార్యక్రమంలో ఉదయం వేళలో గణపతి పూజ, పుణ్యా హవచనం రక్షాబంధనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ పూజలు, దేవతా స్థాపిత పూజలు, అగ్ని ప్రతిష్టాపన, గణపతి హవనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కాసర్ల వంశీ కృష్ణ, సంగనబట్ల దిలీప్ శర్మ, పాలెపు చంద్రమోళి శర్మ , వివిధ పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దమ్మని బాల ముకుందం మంగళవారం ఉదయం గుట్రజ్ పల్లి గ్రామంలో ప్రత్యర్థుల చేతిలో గాయపడి జగిత్యాల లో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి, దాడికి గల కారణాలు తెలుసుకొని, ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట జగిత్యాల మండల నాయకులు, తాజా మాజీ సర్పంచులు తదితరులు ఉన్నారు.

## బుగ్గారం మండల బిజెపి అధ్యక్షుని గా మెడవెని శ్రీధర్ నియామకం


జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



భారతీయ జనతాపార్టీ బుగ్గారం మండల అధ్యక్షుని గా మెడవెని శ్రీధర్ రెండవసారి నియమితులయ్యారు. పార్టీలోని వారి సేవలను గుర్తించి, పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీ మెడవెని శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## అనాధ పిల్లలకు 10వేలు అందించిన సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త



తల్లిదండ్రులు ఇద్దరు అనారోగ్యంతో చనిపోయారు వారి ముగ్గురు పిల్లలు అనాథలు అయినారు సమాచారం తెలుసుకుని జగిత్యాల సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్ సిద్దిపేట జిల్లా తొక్కుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామానికి వెళ్లి మృతుల పిల్లలు దుఃఖంతో ఉన్నవారిని ఓదార్చి సూరజ్ శివశంకర్ పిల్లలకు 7000 వేల రూపాయలు అందించాడు అలాగే భీమారం మండలం గోవిందారం గ్రామంలో కందిపోచయ్య మరణించాడు భార్య అనారోగ్యంతో మంచాన ఉంది వారి పిల్లలు అనాథలుగా ఉన్నారు వారి పిల్లలు చరణ్ మహేష్ శ్రీనివాస్ లను కలిసి 3000 రూపాయలు సూరజ్ శివ శంకర్ అందించాడు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలకు హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామం లో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర నారాయణ గౌడ్, అంకం సతీష్ చిర్ర నరేష్ గిద్దె రాజు దనేశ్వర్ రావు గౌడ సంఘం నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడంలో యూనియన్ బ్యాంక్ ముందంజ

యూనియన్ బ్యాంక్ ఇండియా అధికారిని అరుణ సవిత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ పట్టణ మహిళా సంఘం సభ్యులకు రుణ మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా సంఘం సభ్యులకు కలిపి 25 కోట్ల జంబో చెక్కు ప్రదానం చేస్తూ మహిళా సంఘం సభ్యులకు చెక్కులు పంపిణి చేశారు. ముఖ్య అతిధి గా వచ్చిన నిజామాబాదు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారిని అరుణ సవిత మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంక్ రుణాలు ఇవ్వడం లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు వరుసలో ఉంటుందని మహిళలు బ్యాంక్ రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగి వారి కుంటుంబాలను ఉన్నత స్థాయి కి తీసుకెళ్లాలని అందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి సహకారం అందిస్తుందని, మహిళలు పొందిన రుణాలను సకాలములో చెల్లించి మీ యొక్క వ్యాపారాల అభివృద్ధికి తిరిగి బ్యాంక్ ఋణం పొందడానికి క్రమానుగుతా చెల్లింపులు దోహదపడగలదని. నారిశక్తి కార్యక్రమం క్రింద వ్యక్తిగత రుణాలు పొందాలని కోరారు. తక్కువ సమయంలోనే 25 కోట్ల రుణాలు మంజూరి చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ లను మరియు సహకరించిన ఎస్ఈ ఆర్ పి డిపిఎం ఎపిఎం సిసి లను మెప్మా డిఎంసి టిఎంసి లను అభినందనలు తెలియజేశారు. వీరికి లక్ష్య చేదనలో మార్గదర్శనము చేసిన డిఆర్ డిఎ పి డి రఘువరన్, ఎ పి డి చరణ్ దాస్, మెప్మా ఎ ఓ శ్రీనివాస్ గౌడ్ లను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫ్ ఇండియా నిజామాబాదు ప్రాంతీయ అధికారిని అరుణ ,సవిత ,ఎల్ డి ఎం రాంకుమార్, డిఆర్ డిఎ పిడి రఘువరన్, ఎపిడి చరణ్ దాస్, మెప్మా ఎఓ శ్రీనివాస్ గౌడ్, డిపిఎం మాణిక్యరెడ్డి, డిఎంసి సునీత, ఎస్ఇఆర్పి ఎపిఎం లు, సీసీలు, వి ఓ ఎ లు, మెప్మా టి ఎం సి లు సి ఓ లు, ఆర్ పి లు, ఎస్ ఇ ఆర్ పి మెప్మా మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను డిసిఓ పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త.



పెగడపల్లి మండలంలోని బత్కపల్లి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని డి సి ఓ మనోజ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు .సెంటర్ నిర్వాహకులకు వరి ధాన్యం తూకం వేగవంతం చేసి త్వరలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తాసిల్దార్ రవీందర్, డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు ముద్దుగంటి పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏ డి

ఏకాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



క్కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఏ డి ఏ శ్రీనాథ్ మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కాంటాలను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు అకాల వర్షాలు వస్తే రైతులు నష్టపోతారని హమాలీలకు తెలియజేశారు హమాలీలు స్పందించి త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సాయ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన సదయ్య నాయకులు మాదాసు సతీష్ మొగిలి సదానందం డైరెక్టర్లు రవి రామచంద్రం శ్రీకాంత్ తదితరులున్నారు.

## కబ్జాకు గురవుతున్న ఎస్సారెస్పీ కెనాల్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో కొందరు వ్యక్తులు ఎస్సా రెస్పీకి కెనాల్ లో సిమెంట్ పైపుల వేసి పైన మట్టి తో పూర్తిగా కెనాల్ ను మూసివేసి కబ్జా కు పాల్పడుతున్నారు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు కబ్జా కు పాల్పడుతున్న వారిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కోల్ ఇండియాలో డ్రెస్ కోడ్ రూ.12,500 కార్మికులకు చెల్లించేందుకు అంగీకారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కోల్ఇండియాలో డ్రెస్కోడ్రూ.12,500 కార్మికులకు చెల్లించేందుకు అంగీకారం జరిగిందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నర్సింహ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోల్ఇండియా అపెక్స్ సమావేశంలో మంగళవారం న్యూఢిల్లీలో జరిగిందని, ఈ సమావేశంలో ఈ సమావేశంలో ఉద్యోగులడ్రెస్ కోడ్ కోసం రూ.12,500 చెల్లించేందుకు ఆమోదించబడిరదని తెలిపారు. కార్మికులందరికీ నాణ్యత గల వస్త్రాల కొరకు కోల్ ఇండియాలో కుదిరిన ఒప్పందాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు,యువత పుస్తక పఠనం అలవర్చుకోవాలి

**రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:





విద్యార్థులు,యువతరం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, తద్వారా జ్ఞానం పెంపొందు తుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు.రామడుగు మండలం వెదిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ జీవితాన్ని చక్కగా మలుచుకు నేందుకు పుస్తకం ఉపకరిస్తుం దన్నారు. ఆడపిల్లలు, మహిళలకు ఎటువంటి ఆపద వచ్చినా కుటుంబ సభ్యురాలిగా సాయం చేస్తానని తెలిపారు. వెదిర సహా రామడుగు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వివరించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పుస్తకాలు సమాజం పట్ల అవగాహనను, జ్ఞానాన్ని పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తక పఠనానికి ప్రత్యేక గదులు కేటాయిస్తు న్నామన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అందరూ అలవర్చుకోవాలని, చెడు దుష్పరిణామాలను పుస్తకపఠనంతో దూరం చేయవచ్చన్నారు. నిత్యం పుస్తక పఠనంతో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.అనంతరం వెదిర గ్రామానికి చెందిన కోరుకొండ పల్లవి, ప్రణీతలు ఇంటర్ లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో వారిని సన్మానించారు. లైబ్రరీ ఏర్పాటు చేసిన కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణను సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి,ఎంఈఓ వేణు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు రాజమౌళి పాల్గొన్నారు. కేరళ విద్యార్థినికి అభినందనలు :తొమ్మిదవ తరగతి చదువుతున్న కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణ సతీష్ ను కలెక్టర్ పమేలా సత్పతి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. అందరికీ పుస్తకాలు అందాలన్న ఆలోచనతో చిన్న వయసులోనేఇప్పటికి వివిధ ప్రాంతాల్లో 21 లైబ్రరీలు ఏర్పాటు చేశారని, 22వ లైబ్రరీని వెదిర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

**అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**అధికారుల సమన్వయంతో పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుజిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ .జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని చొప్పదండి వేములవాడ కోరుట్ల నియోజకవర్గం లో గల మండలాల యందు గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహంలో అర్హత కలిగిన దరఖాస్తుదారులను గృహాల మంజూరి గురించి వెరిఫికేషన్ త్వరగా ఎంపిక చేయుటకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను సంబంధించి మండల అధికారులు సూచించారు. మరియు ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను విచారించవలసిందిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అనర్హులకు తావు లేకుండా గుర్తించి



ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ డి ఇ ఇ మండల విచారణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**మండలంలో పలు కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝూ**

రుద్రంగి-ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును రుద్రంగి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు రెవెన్యూ సదస్సులోభాగంగా రుద్రంగి, మానాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝూ పరిశీలించి రైతులతో మాట్లాడి వారిసమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వారిభూములపై పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టుగా రుద్రంగి మండలం ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సదస్సులోభూ రికార్డులో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్‌మిస్సింగ్, పట్టా పాస్ బుక్ లేకపోవడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, వంటి భూములకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి ఆర్ ఓ ఆర్ చట్టంప్రకారం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి గడువులోగా సమస్య పరిష్క రించడం జరుగుతుందన్నారు. భూ వివాదం లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దు కోవాలన్నారు. ఆర్జీలు సమర్పించే వారితో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల న్నారు. అనంతరం మానాలలోని కొనుగోలు కేంద్రంలోసేకరించిన ధాన్యాన్ని క్షేత్రస్థాయిలో డీఆర్డీఓ శేషాద్రితో కలిసి పరిశీలించి ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని ఆదేశించారు. కొనుగోల్లు వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, పైలెట్ ప్రాజెక్టు ఇంచార్జులు భూపతి, షరీఫ్, డీటీ మనోహార్, ఆర్ శ్యామ్ నాయకులు తర్రె మనోహార్, ఎర్రం గంగ నర్సయ్య,గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, దాసరి గంగారాజం, లింగం, రెవెనూ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లకై దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రంలోని ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థిని, విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్లు ప్రారంభమ య్యాయి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా దోస్త్ అడ్మిషన్ల కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని విద్యార్థులందరూ ఈ దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ని వినియోగించుకోవాలని ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ, ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లైతే ప్రిన్సిపాల్ 98484 15835, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ సాయి మధుకర్ 8121513671, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్ 99632 87177 లను సంప్రదించగలరని పేర్కొన్నారు.

**వారం రోజుల్లో పాత ప్రభుత్వ**

# ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు

**-జిల్లా కలెక్టర్‌కోయ శ్రీ హర్ష -పనులు పరిశీలించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లిలోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా శిథిలావస్థ భవనాలు

**పట్టించుకోని అధికారులు తక్షణమే**

**తొలగించాలని తల్లిదండ్రుల డిమాండ్**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహము సముదాయంలో రెండు బిల్డింగులు శిథిలావస్థలో ఉండి ప్రమాదభరితంగా ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న బిల్డింగులు అలానే ఉండడంతో అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది .ఈ పాత భవనాలలో తరచుగా పాములు రావడం తో విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు షెడ్యూల్ కులాల సమీకృత వసతిగృహంలో సుమారు 250 మంది కి పైగా విద్యార్థులు ఉంటున్నారు. ఈ భవనము ముందు రెండు భవనాలు పూర్తి శిథిలావస్థలో ఉన్నాయి వీటిని తొలగిస్తే విద్యార్థులకు మరింత విశాలమైన స్థలము లభించే అవకాశం ఉంది. శిథిలావస్థలో ఉన్న ఈ రెండు బిల్డింగులు గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జూనియర్ కళాశాలకు ఉపయుక్తంగా ఉండేవి 1997లో చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థానిక బీసీ కాలనీలో నిర్మాణం చేశారు అంతకుముందు ఉదయం పూట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం పూట జూనియర్ కళాశాల నిర్వహించేవారు. ఆ భవనాలు శిథిలావస్థలో ఉండడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాలకు నూతన భవనాలు నిర్మించారు .నిర్మించడంతో ప్రస్తుతం క్రీడా మైదానంలో నిర్మించిన భవనాలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సదరు స్థలము ఖాళీగా ఉండడంతో అప్పటి శాసనసభ్యులు సుద్దాల దేవయ్య చొరవతో చొప్పదండి పట్టణంలో షెడ్యూల్ కులాల సమీకృత వసతి భవనానికి అనుమతులు లభించాయి .ఎన్నికల కోడ్ ఉండడంతో ఆ సమయంలో శంకుస్థాపన చేసి ప్రారంభించారు .అనంతరం వచ్చిన తెలంగాణ ప్రభుత్వంలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేశారు .విద్యార్థుల సౌకర్యం కోసం నూతన బిల్డింగ్ నిర్మించారు కానీ అదే సమయంలో శిథిలావస్థలో ఉన్న ఈ రెండు భవనాలను తొలగించకుండా అధికారులు అలానే ఉంచడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం పాడుబడ్డ గదుల నుండి పాములు తేళ్లు రావడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు ప్రస్తుతం విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున ఈ సమయంలో ఈ రెండు భవనాలను తొలగిస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు తక్షణమే శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించాలని తల్లిదండ్రులు స్థానిక శాసనసభ్యులు మేడిపల్లిసత్యమును కోరుతున్నారు

## గండి మైసమ్మ ఆలయం వద్ద బోర్ వేయడానికి అనుమతి ఇప్పించండి!

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి భూక్య రమేష్ నాయక్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మాలోత్ ప్రకాష్ నాయక్ మంగళవారం రోజు ఎల్లారెడ్డిపేట మండల పర్యటనలో భాగంగా కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి మండలానికి చెందిన పలు సమస్యలను మంత్రితో చర్చించినట్టు తెలిపారు ఇ సందర్బంగా వారు మాట్లాడుతూ వీర్నపల్లి మండల పత్రిక విలేకరులకు ఇండ్ల స్థలాలు,మధ్యన్తరంగా నిలిచిపోయిన అంబేద్కర్ భవననికి నిధులు ఇచ్చి సకాలంలో పనులు పూర్తి చేయడం, మండలంలో ఎస్టీ జనాభా అధికంగా ఉన్న దృశ్య గిరిజనులకు గిరిజన భవన్ మంజూరు, అలాగే రంగంపేట వీర్నపల్లి గ్రామాల మధ్య ఆటో యూనియన్ డ్రైవర్, ఓనర్లు ఏర్పాటు చేసిన గండి మైసమ్మ ఆలయం వద్ద ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి బోర్ వేయడానికి అనుమతి ఇప్పించుట గురించి మాట్లాడగ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్టు మండల నాయకులు తెలియజేశారు

## వివాహ వయసుపై ఆశాలకు అవగాహన

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివాహ వయస్సుపై ఆశాలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఆశా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అవగాహనకు వైద్యులు జీవన జ్యోతి మంగళవారం పాల్గొన్నారు.ఆయా గ్రామాలకు చెందిన 42 మంది ఆశాలు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నివసించే తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన వయసులో వివాహాలు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలా చేయడం వల్ల పుట్టబోయే పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండడం తో పాటు అంగవైకల్యం లేకుండా జన్మిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలోహెచ్ ఈ వో వెంకటరమణ,సి హెచ్ వో శాంత,పి హెచ్ ఎన్ తార, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి అధికార ప్రతినిధికి మంత్రి పరామర్శ

*గభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా బిజెపి అధికార ప్రతినిధి దేవసాని కృష్ణను మంగళవారము కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. కృష్ణ తండ్రి దేవసాని జనార్ధన్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి లతోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో పోచమ్మ బోనాలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీ శివలింగ సహిత మండలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పురస్కరించుకొని పోచమ్మ బోనాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి సమర్పించారు. రజక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులు బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రెస్ భవన్ నిర్మాణ నిధుల మంజూరుకై మంత్రికి వినతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలకేంద్రంలో ప్రెస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల జర్నలిస్ట్ లు మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కీ వినతి పత్రం అందజేశారు. సమావేశాల నిర్వహణ కు పాత్రికేయులు ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రికి వివరించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల నాయకులు ఎర్ర శ్రీనివాస్, పాపగారి యాదగిరి గౌడ్, గాండ్ల రవీందర్, శేఖర్ రెడ్డి, అరిగే రమేష్, సాయ్యద్ సాధత్, గుడికాడి శ్రీకాంత్, రాజు, చారీ, అర్జున్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్యం తెచ్చింది,దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సిరిసిల్ల,తంగళ్ళపల్లి,ముస్తాబాద్ బ్లాక్ 1 స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో జరిగింది.ఈ సమావేశానికి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా పరిశీలకులు ఫక్రుద్దీన్,చైతన్య కృష్ణారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగ ఉన్నవారిని కాపాడుకుంటూనే,కొత్త వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు.పార్టీ పునరేకీకరణతో పార్టీ పునర్జీవం పోసుకుంటుందనీ అన్నారు.వ్యక్తిగత బేధనిప్రాయలకు పోకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పది సంవత్సరాల బిఆర్ఎస్ దుష్టదుహంకర పాలనకు ప్రజలు చరమగీతం పాడారు అని తెలిపారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టాం కట్టారు అని అన్నారు.రేవంత్ రెడ్డి పాదయాత్రతో ప్రజల్లో ధైర్యం వచ్చింది, బీఆర్ఎస్ పార్టీని ఢీకొనే నాయకుడు వచ్చాడని రాష్ట్ర ప్రజలు నమ్మారు అని అన్నారు.ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు.పార్టీ




కష్టకాలంలో అండగా ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని తెలిపారు.గత బిఆర్ఎస్ హాయంలో బతుకమ్మ చీరాల పేరు మీద నేతన్నలును మోసం చేసి దోచుకున్నారు అని మండిపడ్డారు.నేతన్నలకు బకాయిలు ఇవ్వకుండా మోసం చేశారు అని అన్నారు.రాజకీయం వేరు,వ్యాపారం వేరు,ప్రభుత్వం వేరు అని అన్నారు.చేనేత రంగానికి సంబంధించి సుమారు రూ.250 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసి నేతన్నలకు అండగా నిలిచిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం దుకాణ్ బంద్

*మే 06, ప్రభాత వార్త*

ఎల్లారెడ్డిపేట మండలం లోవిలేకర్ల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ విమర్శలు చేసారు. వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇగ ఇయ్యరు మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం ఒట్టిమాటేనని తేలిందినిరుద్యోగులకు రూ.4 వేల భ్రుతి ఇగ రాదు విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇగ ఇయ్యరని తేల్చేశారు మోసాల కాంగ్రెస్ ను వదిలిపెట్టబోం రేపటి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీస్తాంసంవిధాన్" చేత పట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలేమైనయ్రాహుల్ సమాధానం చెప్పి తీరాల్సిందే రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ వన్నీ ఝూటా మాటలే.నాగుపాములెక్క వంకర టింకరగా రోడ్డును నిర్మించింది కాంగ్రెస్సే కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించింది కాంగ్రెస్సే 2035 వరకు కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ చేయించుకున్నది కాంగ్రెస్సే ఆ కాంట్రాక్ట్ తో ఉన్న సమస్యను పరిష్కరించుకోవాలని కేంద్రం చెప్పింది నిజం కాదా ఆ సమస్యను పరిష్కరిస్తే 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరిస్తామని 2022లోనే చెప్పలేదాఇదిగో...ఆధారంనిన్న కోమటిరెడ్డికి కూడా గడ్కరీ ఇదే విషయాన్ని చెప్పారు అయినా లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడం ఎంత వరకు నిజం అని అన్నారు ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్ డ్రామాలాడుతున్నారుముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పందించాల్సిందే అని అన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పైసా అప్పు కూడా పుట్టడం లేదని, ఢిల్లీకి పోతే చెప్పులెత్తుకుపోతారేమనని దొంగలాగా చూస్తూ అపాయిట్ మెంట్ కూడా ఇవ్వడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇగ అమలు చేయలేనని సీఎం తేల్చేశారు. ఇక వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇగ ఇయ్యరు. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం ఒట్టిమాటేనని తేలింది. నిరుద్యోగులకు రూ.4 వేల భ్రుతి ఇయ్యనట్లే. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇయ్యరని తేల్చేసినట్లే. రైతులకిచ్చిన హామీలను గాలికొదిలేసినట్లే"అని వ్యాఖ్యానించారు. ఇగ తెలంగాణలో కాంగ్రెస్ ఖేల్ ఖతం... దుకాణం బంద్ అయినట్లేనని అన్నారు. సంవిధాన్ పుస్తకం పట్టుకుని తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని గతంలో హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడెం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సీఎం వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో భయం పట్టుకుందన్నారు. ఇచ్చిన మాట తప్పి చేతులెత్తేసిన కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజలతో కలిసి రేపటి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుని తీరుతామని చెప్పారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక ప్రెస్ క్లబ్ ను సందర్శించారు.

## నేరెళ్ల లో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల లో గ్రామస్తులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మంగళవారం సాయంత్రం ద్రావిడ వేదాధ్యయనము తొళక్కము,బుధవారము ఉదయం ద్రావిడ వేదాధ్యయనం,సేవా కాలం తీర్థ గోష్టి,సాయంకాలం ద్రావిడ వేదాధ్యయనము, సేవాకాలము తీర్థ గోష్టి ప్రసావితరణ,గురువారము ఉదయం ప్రబంధ సేవా కాలము తీర్థ గోష్టి ప్రసాద వితరణ,సాయంకాలం పరమపదోత్సవము ఉత్సవ అంకురార్పణ,తీర్థ గోష్టి ప్రసాద వితరణ,శుక్రవారం ఉదయము ధ్వజారోహణము భేరీ పూజ కార్యక్రమము సాయంకాలము శ్రీ స్వామివారి కళ్యాణోత్సవము అగ్ని ప్రతిష్ట బలిహరణము,శనివారము ఉదయం గ్రామ సేవ హోమము బలిహరణ తీర్థ గోష్టి,సాయంకాలము హోమము బలిహరణ తీర్థ గోష్టి,స్వామి వారు పొన్న వాహనము పై ఊరేగింపు,ఆదివారము ఉదయం హోమము బలిహరణము గ్రామ సేవ తీర్థ గోష్టి,సాయంత్రం బలిహరణ హోమము తీర్థ గోష్టి తరువాత స్వామి వారు గజవాహనముపై



ఊరేగింపు,సోమవారము ఉదయం హోమము బలిహరణ గ్రామ సేవ తీర్థ గోష్టి,సాయంత్రము 7 గంటల నుండి తీర్థగోష్టి ప్రసాద వితరణ,రథ ప్రతిష్ట,తెల్లవారుఝామున 3 గంటలకు స్వామి వారు రథం పై అధిరోహించుట,మంగళవారం చక్రస్నానం,పుష్పయాగం పూర్ణాహుతి,గ్రామ బలి,ఏకాంత సేవ,తీర్థ గోష్టి ప్రసాద వితరణ ఆశీర్వచనము,అర్చక స్వాముల సన్మానము కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి.ఈ కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని గ్రామస్తులు,ఆలయ కమిటీ వరకు కోరారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం నర్మా ల గ్రామంలోని శ్రీ శివలింగ సహిత మండలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మంగళవారం పాల్గొన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించగా మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. రజక సంఘం నాయకులు మంత్రిని ఈ సందర్భంగా సన్మానించారు. మంత్రి వెంట పలువురు బిజెపి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గాలివాన కు ఇంటిపై పడ్డ చెట్టు

**వీణవంక, ప్రభాత వార్త:**
సోమవారం రాత్రి సంభవించిన గాలివానకు వీణవంక మండలంలోని



బేతిగల్ గ్రామంలో కాల్వ సమ్మయ్య కుటుంబంతో నిద్రిస్తున్న సమయంలో గాలి వాన ఒక్కసారి రావడం వల్ల ఇంటి రేకులపై చెట్టు విరిగి పడడంతో ఇంట్లో సామాగ్రి ధ్వంసం అయింది. ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటికి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## పోలీసులచే వాహనాల తనిఖీలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం కోర్కల్ గ్రామం వద్ద మంగళవారం శిక్షణ ఎస్సై సాయికృష్ణ ఆధ్వర్యములో వాహనాల తనిఖీతో పాటు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన పలువురికి జరిమానాలు విధించారు. అంతే కాకుండా ప్రజలు రోడ్డు భద్రతకు సహకరించాలని సూచించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఈనెల ఐదో తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం మే నెల 6వ తేదీన రైతు వేదిక విలసాగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెళ్ల నుండి డా. అరుణ్ బాబు. డా. మాధవి, వేములవాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జె. రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత, ఉద్యానవన అధికారి లోకేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రజిత, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాగునీటిని ఆదా చేయడంపై వరిలో తడి, పొడి విధానంతో నాటి యాజమాన్యం చేసినట్లయితే 15-30శాతం నీటిని ఆదా చేయవచ్చని, మొక్కజొన్న లో జంట సాళ్ళు పద్ధతిలో డ్రిప్ ద్వారా సాగు చేయాలని, బిందు (డ్రిప్), తుంపర సేద్యం ద్వారా మొక్కలకు నీటిని అందిస్తే నీటి వినియోగ సామర్థ్యం 85-90శాతం పెంచవచ్చని, చేనులో వాలు ఉన్న వైపు నీటి కుంటల నిర్మాణం ద్వారా, మల్చింగ్ మొదలగు పద్ధతులు ద్వారా నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. పంట మార్పిడి చేసి విభిన్న మార్కెట్ అవకాశాలు పొందడం, ఆహార భద్రత పెంపొందించడం, తెగుళ్ల తీవ్రత తగ్గించడం, వానాకాలం, యాసంగి కాలాల్లో వేర్వేరు పంటలు సాగు చేయడం, మిశ్రమ పంటలు పండించడం మొదలగునవి పాటలించాలని రైతులకు సూచించారు.



## విత్తనాల కొనుగోళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
రైతులు విత్తనాల కొనుగోలులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ అన్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైతు వేదిక పరిధిలో



రాబోవు వానాకాలం సీజన్ కి సంబంధించి రైతులు పత్తి, వరి విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల దగ్గర నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతి విత్తనం ప్యాకెట్ కు తప్పనిసరి రసీదు తీసుకోవాలని, లాట్ నెంబర్ వివరాలు ఉన్నా రసీదు ను పొందాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో లూస్ పత్తి విత్తనాలు కొనుగోలు చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామానికి చెందిన గాజవేని రవళి(27)కు ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన ఉమ్మనవేణి మహేష్ (30)తో తేదీ 11.2.2024 రోజున వివాహం అయిందని, వివాహం జరిగినప్పుడు ఐదు లక్షల రూపాయలు, తొమ్మిది తులాల బంగారం, ఇతర పెట్టుపోతలు కట్నంగా ఇచ్చారని, తర్వాత రెండు నెలలు బాగానే ఉన్నాదని తర్వాత తన భర్త అయినా ఉమ్మనవేనా మహేష్ తరచూ మద్యం సేవించి వచ్చి తనని అకారణంగా బూతులు తిడుతూ కొట్టేవాడని, ఎందుకు ఇలా చేస్తున్నావని అడిగితే తనకు డబ్బులు అవసరం ఉన్నాయని, పది లక్షలు అదనపు కట్నం కావాలని, ఈ విషయం తన అత్తమామలు ఉమ్మనవేనా ప్రమీల, ఉమ్మనవేనా మల్లయ్యకు తెలుపగా వారు కూడా తన కొడుకుని ప్రోత్సహిస్తూ అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధించేవారని, తన ఆడపడుచు పోతరవేణి మౌనిక, ఆడపడుచు భర్త పోతరవేనా మల్లేష్ వీరితో కలిసి అదనపు కట్నం కోసం వేధించారని ఫిర్యాదు చేయగా తన భర్త ఉమ్మనవేనా మహేష్, అత్త ఉమ్మనవేనా ప్రమీల, మామ ఉమ్మనవేణి మల్లయ్య, పోతరవేణ మౌనిక, మల్లేష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు.

## వాహనాల తనిఖీలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
పోలీసులు మంగళవారం బోయినిపల్లి చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో వాహనదారులు తాగి వాహనాలు నడపకూడదని, వాహనాలకు తగిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఎవరైనా తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.



## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### -- పోలాడి రామారావు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
పంట కోతకు వచ్చిన సమయంలో కురుస్తున్న అకాల వర్షాలు ఈదురు గాలులతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన తీవ్ర గాలి దుమారానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. చేతికి వచ్చిన పంట గాలి దుమారానికి నేల కొరిగి తీవ్ర నష్టాన్ని కలిగించిందని, కళ్ళాల్లో ఉన్న ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయి పోయిందని, మామిడి కాయలు రాలిపోయి అన్నదాతల ఆక్రందనలతో తీవ్రంగా మనోవేదనకు గురి చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి వ్యవసాయ అధికారును, రెవెన్యూ అధికారులను క్షేత్ర స్థాయికి దింపి పంట నష్టం వివరాలను సేకరించి గ్రామాన్ని యూనిట్ గా పరిగణించి 48 గంటల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహిళపై అడవి దున్న దాడి

**గంగారం మే 06(ప్రభాతవార్త)**
గంగారం మండలంలోని మామిడిగూడెంలో సోమవారం సాయంత్రం తూనికి ఆకుల సేకరణకు వెళ్లి వస్తుండగా అడవి దున్న చెట్ల పొదల్లోనుండి అకస్మాత్తుగా వచ్చి జనగం సృజన అనే మహిళపై దాడి చేయడంతో ఆమె తలకు బలమైన గాయం కావడం తో అక్కడే ఉన్న స్థానికులు సృజనను వెంటనే ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకుంటాము

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

**సంగెం, మే 6, (ప్రభాతవార్త**
మొగిళిచర్ల గీసుగొండ సరిహద్దులో గల గీసుగొండ మండలానికి చెందిన రైతుల భూముల్లో పండిన మొక్కజొన్న పంటను రైతులు జొన్నలతో కూడిన కంకులను రోడ్డుపై ఆరబోయగా ఈ నెల ఆదివారం అర్ధరాత్రి సమయంలో మొక్కజొన్న కంకులు అగ్ని ప్రమాదంలో సుమారు 40 ఎకరాల పంట మొక్కజొన్న పంట నష్టపోయిన సందర్భంగా ఇటీవల శ్రీలంక పర్యటన ముగించుకొని సోమవారం వచ్చిన పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హుటాహుటిన మంగళవారం రోజున అధికారులతో కలిసి అగ్నిప్రమాదానికి కాలిబూడిదైన మొక్కజొన్న కంకులను అగ్ని ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. దీంతో కాలిబూడిదైన మొక్కజొన్న బూడిదను చూసి ఎమ్మెల్యే చలించిపోయిరు. అగ్ని ప్రమాదానికి గల దారుణ ఘటనను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు మనోధైర్యం కల్పిస్తూ అగ్ని ప్రమాదం జరుగడం అదృచ్చికమని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారాన్ని ఇప్పిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు హామి ఇచ్చారు. రైతులు తమ ప్రతి పంటపై ప్రతి సంవత్సరం రైతు భీమా చేయించుకోవాలని క్రమం తప్పకుండా రైతు భీమా చేసుకోవాలని ఆయన రైతులకు ఈ సందర్భంగా సూచించారు. రైతులు ఎప్పుడు కూడా ఎట్టి పరిస్థితుల్లో పొట్టుతో కూడిన మొక్కజొన్న పంటలను ఆరబోయవద్దని కేవలం ధాన్యం మాత్రమే ఆరబోసుకోవాలని రైతులకు ఆయన రైతులకు సూచనలు చేశారు. నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేయాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, కిసాన్ మార్కెట్ డైరెక్టర్ రుద్రప్రకాష్, గీసుగొండ రైతులు మొగిళిచర్ల రైతులు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గీసుగొండ, మొగిళిచర్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కె హబ్ ఇన్చార్జ్ కోఆర్డినేటర్ గా సిద్ధార్థ

**ఎడ్యుకేషన్ కేయూ, మే 6 (ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయ కె-హబ్ లో ఇంచార్జ్ కోఆర్డినేటర్ గా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) మెకానికల్ ఇంజనీరింగ్ ఒప్పంద అధ్యాపకుడు ఎ.సిద్ధార్థ ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఎ.సిద్ధార్థ ను అభినందించారు.